

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

చిత్తూరు తిరుపతి

శనివారం 24 మే 2025




# వెతకడం మొదలు పెట్టారు..!

**ఇంటర్, డిగ్రీ బి.టెక్ అడ్మిషన్లు కోసం రంగంలోకి దిగిన కార్పొరేట్ ఏజెంట్లు**

**పీఆర్‌ఓలతో ప్రతి ఇంటి గడప ప్రచార ముమ్మరం**


**విద్యార్థుల తల్లిదండ్రులకు ఫోన్లు ద్వారా ఎర**

**మీరు కోరిన బ్రాంచ్‌లల్లో సీట్లు ఇప్పిస్తామంటూ ఆఫర్లు పైన ఆపర్లు**

**తల్లిదండ్రులు ఆచితూచి అడుగులు వేయాలంటున్న విశ్లేషకులు**

**అడ్మిషన్ చేసి కనబడకుండా పోతున్న ఏజెంట్లు**

**తస్మా జాగ్రత్త అంటున్న విశ్లేషకులు, విద్యావంతులు**




**వి.కోట, మేజర్‌న్యూస్:** వి.కోట, తిరుపతి, చిత్తూరు, గుంటూరు, విజయవాడ, బెంగళూరు, చెన్నై ప్రాంతాలకు చెందిన బడా కార్పొరేట్ కళాశాలలో అడ్మిషన్లు కోసం ఏజెంట్లు ప్రచారాన్ని ముమ్మరం చేస్తున్నారు. పదోతరగతి, ఇంటర్మీడియట్, డిగ్రీ బి.టెక్ కొరకు కళాశాలలో ప్రవేశం జరుగుతున్నాయని ప్రచారం నిర్వహిస్తున్నారు ఏజెంట్లు, ఏ కళాశాల అయితే బాగుంటుందని పిల్లల యొక్క తల్లి దండ్రులు ఆలోచన చేయకముందే ప్రైవేటు కళాశాల యాజమాన్యాలు ఏజెంట్లను రంగంలోకి దించి అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభించారు. ముందుగా అడ్మిషన్లు తీసుకుంటే ఫీజులో రాయితీ అంటూ విద్యార్థుల తల్లిదండ్రులకు బుర్రడా కొట్టిస్తున్నారు. 10వ తరగతి ఇంటర్ పరీక్షలు ప్రారంభం కాకముందే కార్పొరేట్ ప్రైవేటు కళాశాల 10వ తరగతి, ఇంటర్మీడియట్, విద్యార్థుల వివరాలు చిరునామా ఫోన్ నెంబర్ సేకరించారు. పదో తరగతి ఇంటర్మీడియట్ విద్యార్థుల వివరాలన్నిటిని కన్సల్టెన్సీలు పీఆర్‌ఓలు డేటా చేరవేశారు. వీరు దళారులుగా వ్యవహరిస్తూ విద్యార్థుల తల్లితండ్రులకు నిత్యం ఫోన్ చేస్తున్నారు. పిల్లలను తమ కళాశాలలో చేర్పించాలంటూ ఒత్తడి మీద ఒత్తిడికి గురిచేస్తున్నారు. తమకళాశాలలో ఐఐటి, ట్రిబుల్ ఐటీ, నీట్ కోచింగ్, హాస్టల్ వసతులు విశాలమైన గదులు ఉన్నాయంటు మాయమాటలు చెప్పి బుట్టులో వేసుకుంటున్నారు. ప్రతి ఏటా పరీక్షలు అవ్వగానే పి.ఆర్.ఓలు అడ్మిషన్ల కోసం విద్యార్థుల తల్లితండ్రులను అయోమయానికి గురిచేసి అడ్వాన్సులు

మిగతా 8లో



## టీటీడీ పాలకమండలి ఎక్స్ అఫిషియో సభ్యునిగా తుడా చైర్మన్ ప్రమాణస్వీకారం

**తిరుమల, మేజర్‌న్యూస్:** టీటీడీ పాలకమండలి ఎక్స్‌అఫిషియో సభ్యునిగా తుడా చైర్మన్ డాలర్ దివాకర్‌రెడ్డి శుక్రవారం తిరుమల శ్రీవారి ఆలయంలో ప్రమాణ స్వీకారం చేశారు. టీటీడీ అదనపు ఈఓ వెంకయ్య చౌదరి ప్రమాణ స్వీకారంచేయించారు. అనంతరం కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. దివాకర్ రెడ్డికి శ్రీవారి చిత్రపటం, తీర్థ ప్రసాదాలను అదనపు ఈఓ అందించారు. ఆలయం వెలుపల ఎక్స్ అఫిషియో సభ్యుడు డాలర్ దివాకర్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ ఇంత పెద్ద పదవి సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ నాకు ఇవ్వడం చాలా ఆనందంగా ఉందన్నారు. తుడా చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన అనంత రం టీటీడీ ఎక్స్ అఫీషియో సభ్యునిగా బాధ్యతలు చేపట్టడం చాలా సంతో షంగా ఉందన్నారు. వేంకటేశ్వర స్వామి వారి దయతో బోర్డు సభ్యునిగా విధులు నిర్వహించే భాగ్యం దక్కిందన్నారు. భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించే విధంగా కృషి చేస్తామన్నారు. స్వామి వారి పవిత్రతను కాపాడే విధంగా నిరంతరాయంగా శ్రమిస్తానని చెప్పారు.

## యువతకు ఉపాధి కల్పించుటకు పరిశ్రమల శాఖ అధికారులు కృషి చేయాలి

**జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం పరిశ్రమల స్థాపనకు పెద్దపీట వేస్తోందని, నూతన ఎంఎస్‌ఎంఈ పరిశ్రమల స్థాపనకు, పరిశ్రమల్లో యువతకు మెరుగైన ఉపాధి కల్పించేలా పరిశ్రమల శాఖ అధికారులు కృషి చేయాలని, పరిశ్రమల్లో భద్రత ప్రమాణాలు సక్రమంగా అమలు అయ్యేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా.ఎస్ వెంకటేశ్వర్ ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్‌లో జిల్లా పరిశ్రమల ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ (డిఐఈపిసి) జరిగిన సమీక్షలో కలెక్టర్ మాట్లాడుతూ సింగిల్ డెస్క్ విధానంలో ఏప్రిల్ 2024 నుండి 623 పరిశ్రమలకు గాను 546 అనుమతులు ఇచ్చామని మరో 77పరిశీలనలో ఉన్నాయన్నారు. పరిశ్రమల పరిశీలన కమిటీకి అందిన మేరకు 25 పరిశ్రమలకు ప్రోత్సాహకాలు రూ.1.83కోట్లు అందించడానికి ఆమోదం తెలిపారు. పెట్టుబడి సబ్సిడీ 9, విద్యుత్ సబ్సిడీ 14, వడ్డీ రాయితీ 1, సేల్స్ టాక్స్ రాయితీ 1యూనిట్లకు ఆమోదించారు. క్లస్టర్ అభివృద్ధి కార్యక్రమం ప్రింటింగ్

మిగతా 8లో



## మోహిని అవతారంలో మువ్వ గోపాలుడు

**గరుడవాహనంపై రాత్రి శ్రీహరి అవతారంలో శ్రీలక్ష్మి కందీరవ హారాన్ని ధరించిన చిన్ని కృష్ణుడు**

వివరాలు 8లో



## ప్రజా సంక్షేమమే మా ధ్యేయం

**తిరుపతి మినీ మహానాడులో ప్రసంగించిన పలువురు నేతలు**

**తిరుపతి బ్యూరో / పొలిటికల్, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీకి పేదరిక నిర్మూలనే లక్ష్యం కాగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్ర అభివృద్ధి, ప్రజాసంక్షేమం రెండుకళ్ళుగా భావిస్తూ పాలనసాగిస్తున్న పాలనాదక్షుడని, తనవంతుగా ఆదరించిన ప్రజలసంక్షేమం కోసం, తిరుపతి పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రత్యేక శ్రద్ధతో కృషిచేస్తున్నానని ఆంధ్రప్రదేశ్ యాదవ సంఘం కార్పొరేషన్‌చైర్మన్ నరసింహయాదవ్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన సారధ్యంలో తిరుపతిలోని కచ్చిపి ఆడిటోరియంలో తిరుపతి పార్లమెంట్ స్థాయి మినీమహానాడు కార్యక్రమం భారీఎత్తున నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రసంగిస్తూ గత వైసిపి ప్రభుత్వం విధ్వంస పాలనసాగించి అప్పులు, ఆర్థిక సంక్షోభం నెలకొనగా కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన


మిగతా 8లో



### 2025 నవోదయ ఫలితాల్లో
# విశ్వం విద్యార్థుల ప్రభంజనం

**నవోదయ విద్యాలయాలకు ఎంపికైన 47 మంది విశ్వం విద్యార్థులు**

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** జాతీయ స్థాయిలో 2025-2026 విద్యా సంవత్సరానికి జరిగిన "జవహర్ నవోదయ"విద్యాలయ పరీక్షా ఫలితాల్లో 11వ తరగతిలో ప్రవేశం కోసం నిర్వహించిన పోటీ పరీక్షల్లో విజయం సాధించి, విడుదలైన ఫలితాల్లో విశ్వం విద్యార్థులు ఆర్.మనీషా, కే.ముని రూపేష్, ఏ.సంతోష్ పరాశర్,ఎన్.లాస్య చరిత, జే.పూర్ణ సాయి రెడ్డి, రామ్ తేజ,హరిత,లోకేశ్వరి,భావన,కావ్య సీట్లు సాధించి విజయభేరి మోగించారు.వీరితో పాటు 6వ మరియు 9వ తరగతి ఫలితాల్లో విక్రమ్,గోపిక,జీవన్ సాయి రెడ్డి,శరత్ చంద్ర,నవదీప్ యాదవ్,జాహ్నవి,జస్వంత్,మిథున్ మిహాల్,నితీష్ సాయి,సోహిని, అబ్యూదయి,సోహిత్ తదితరులతో పాటు మొత్తం 47 మంది విశ్వం విద్యార్థులు సీట్లు సాధించారని కోచింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియు విశ్వం విద్యా సంస్థల అధినేత డాక్టర్ యన్.విశ్వనాథ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను విశ్వం విద్యా సంస్థల అధినేత డా:యన్.విశ్వనాథ రెడ్డి మరియు అకడమిక్ డైరెక్టర్ యన్.విశ్వచందన్ రెడ్డి,కరస్పాండెంట్ యన్.తులసీ విశ్వనాథ్‌లు విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా విశ్వనాథ రెడ్డి మాట్లాడుతూ గత 35 సంవత్సరాలుగా జాతియ స్థాయిలో జరిగే సైనిక్, నవోదయ, మిలిటరీ స్కూల్స్ వంటి పోటీ పరీక్షలకు తమ సంస్థలో శిక్షణ ఇస్తూ జాతీయ స్థాయిలో ఉత్తమ ఫలితాలతో పాటు అత్యుత్తమ మార్కులు, ర్యాంకులను విశ్వం విద్యార్థులు సాధించడం తమ సంస్థకు గర్వకారణమని అన్నారు.




## ఘనంగా హనుమాన్ శోభాయాత్ర

**కోట, మేజర్‌న్యూస్:** మండలంలోని గూడలి గ్రామంలో గురువారం నుంచి హనుమాన్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. స్వస్తిశ్రీ విశ్వావసునామ సంవత్సర వైశాఖ మాసం బహుళ నవమి





మే 22వ తేదీ సుప్రభాత సేవ, హనుమాన్ చాలీసా పారాయణం, పల్లకి సేవ, రాత్రి 8 గంటలకు చెక్కలతో కులుకు భజన జరిగాయి. అలాగే శుక్రవారం 23వ తేదీ అన్నదాన కార్యక్రమము హనుమాన్ శోభాయాత్ర, పల్లకి సేవ, ప్రత్యేకమైన కోలాటం జరిగాయి. హనుమాన్ శోభా యాత్ర గూడలి లో అత్యంత వైభవంగా జరిగింది. 24వ తేదీ శనివారం సాయంత్రం 7గంటలకు కోట వాస్తవ్యులు శ్రీమతి శాంతి,శిష్య బృందంచే కూచిపూడి భరతనాట్యము నృత్య ప్రదర్శనలు ఉంటాయని నిర్వాహకులు ఆములూరు నాగార్జున పేర్కొన్నారు.. కావున గ్రామ ప్రజలు, భక్తులు పై కార్యక్రమాలలో పాల్గొని శ్రీ అభయాంజనేయ స్వామి వారి కృప కటాక్షాలకు పాత్రులు కావల సిందిగా కోరుచున్నామన్నారు.

## శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంనకు నవయుగ కంపెనీ బోలోరో వాహనం విరాళం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంనకు నవయుగ కంపెనీ వారు బొలెరో వెహికల్ విరాళం ఇవ్వడం జరిగింది. వాహనం విలువ 13 లక్షలు రూపాయలు ఉంటుంది. ఈ కార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వహణ అధికారి టి.బాపిరెడ్డి. డిప్యూటీ ఈఓ ఎన్.ఆర్ కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలి

**జిల్లా కలెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్**

**యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీ ఎగ్జామినేషన్ 2025 పరీక్షల నిర్వహణ పై సమీక్షించిన యూపీఎస్సి ప్రత్యేక అధికారి మరియు సంయుక్త కార్యదర్శి ఎస్.జి. అజ్మీరా**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీ ఎగ్జామినేషన్ 2025 పరీక్షల నిర్వహణ పై జిల్లా కలెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్, ఎస్.పి హర్షవర్ధన్ రాజు, యూపీఎస్సీ అబ్జర్వర్ హన్సవదన లతో కలిసి యూపీఎస్సీ ప్రత్యేక అధికారి సంయుక్త కార్యదర్శి ఎస్.జి. అజ్మీర సమీక్షా సమావేశం నిర్వహించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు సంబంధిత అధికారులతో యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీ ఎగ్జామినేషన్ 2025 పరీక్షల నిర్వహణ పై జిల్లా కలెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్, ఎస్.పి హర్షవర్ధన్ రాజు, యూపీఎస్సీ అబ్జర్వర్ హన్సవదన, కలిసి యూపీఎస్సీ ప్రత్యేక అధికారి సంయుక్త కార్యదర్శి ఎస్.జి. అజ్మీర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ నెల 25వ తేదిన నిర్వహించనున్న యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీ ఎగ్జామినేషన్ 2025 పరీక్షలకు తిరుపతి జిల్లాలో ఈ పరీక్షలను 12 ప్రభుత్వ కళాశాలలు, ఒక ప్రైవేట్ కళాశాలలో మొత్తం 13 సెంటర్ల ను ఏర్పాటు చేయడం జరిగిందని ఈ పరీక్షలకు 5261 మంది అభ్యర్థులు హాజరు కానున్నారని వారు తెలిపారు. పకడ్బందీగా ఎటువంటి అవకతవకలు లేకుండా నిర్వహించాలని సూచించారు. యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీ ఎగ్జామినేషన్ 2025 పరీక్షలు ఉదయం, మధ్యాహ్నం జరుగుతాయని తెలిపారు. (2 సెషన్స్) ఉ. 9.30 నుండి ఉ 11.30, వరకు మ. 2.30 నుండి మ 4.30 వరకు పరీక్షలు జరగనున్న నేపథ్యంలో ఏర్పాట్లు పక్కాగా ఉండాలని, పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. పరీక్షలకు హాజరు అయ్యే అభ్యర్థులు ఒక గంట ముందే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని తెలిపారు. ఒక్క నిమిషం ఆలస్యమైన పరీక్షా కేంద్రంలోకి అనుమతి లేదని తెలిపారు. అభ్యర్థులు ఎటువంటి ఒత్తిడి లేకుండా ప్రశాంతకరమైన వాతావరణంలో పరిక్షలు రాయాలని సూచించారు.

యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీ ఎగ్జామినేషన్ 2025 పరీక్షలు జరుగు ప్రదేశాలలో ఇంటర్నెట్, జిరాక్స్ సెంటర్లను మూసివేయాలని, పరీక్షా కేంద్రాలలోకి మొబైల్ ఫోన్, ఎలక్ట్రానిక్ పరికరాలు, ఎలక్ట్రానిక్ వాచ్ లు, వైర్లెస్ హెడ్ సెట్స్, తదితర ఎలక్ట్రానిక్ వస్తువులు అనుమతి ఉండదని




, పరీక్షా కేంద్రాల వద్ద ఎటువంటి అవాంఛనీయమైన సంగటనలు జరగకుండా 144 సెక్షన్ బందోబస్తు, అభ్యర్థులు పరీక్షా కేంద్రాలకు వెళుటకు ట్రాఫిక్ అంతరాయం లేకుండా ఏర్పాటు చేయాలనీ పోలీస్ వారిని ఆదేశించారు. అభ్యర్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు వెళ్ళుటకు ఆర్టీసి బస్సులను ఏర్పాటు చేయాలనీ, పరీక్షా కేంద్రాలలో విద్యుత్ అంతరాయం లేకుండా సంబందిత శాఖల అధికారులు చూడాలని, మున్సిపల్ అధికారులు పరీక్షా కేంద్రాలలో త్రాగు నీరు, టాయిలెట్స్, పరిసరాలను శుభ్రంగా సక్రమంగా ఉంచాలని, పరీక్షా కేంద్రాల వద్ద అభ్యర్థుల సౌకర్యర్థం మెడికల్ కిట్టుతో పాటు వైద్య ఆరోగ్య సిబ్బందిని ఉంచాలని సూచించారు. పరిక్షలు వ్రాసే అభ్యర్థుల సౌకర్యర్థం మొబైల్ లాకర్స్ ను ఏర్పాటు చేయాలనీ తెలిపారు. అలాగే పరీక్ష కేంద్రాల వద్ద జామర్లను ఏర్పాటు చేయాలని, బయట వ్యక్తులను పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించరాదని తెలిపారు.

### పరీక్షా కేంద్రాల వివరాలు

1. 50003-శ్రీ పద్మావతి మహిళా డిగ్రీ, పీజీ కళాశాల (వింగ్-ఏ). ఎస్ వి యూనివర్సిటీ ఎదురుగా,శ్రీ పద్మావతి గెస్ట్ హౌస్, తిరుపతి.
2. 50004 – శ్రీ పద్మావతి మహిళా డిగ్రీ,పీజీ కళాశాల ( వింగ్- బి), ఎస్వీ యూనివర్సిటీ ఎదురుగా, శ్రీ పద్మావతి గెస్ట్ హౌస్, తిరుపతి
3. 50015 – శ్రీ పద్మావతి మహిళ విశ్వవిద్యాలయం, నియర్ శ్రీ పద్మావతి ఉమెన్స్ డిగ్రీ కాలేజ్ తిరుపతి.
4. 50019 – ఎస్ వి ఆర్ట్స్ కాలేజ్ (టి.టి.డి) (వింగ్– బి), నియర్ బాలాజీ కాలనీ, తిరుపతి.
5. 50018 ఎస్ వి ఆర్ట్స్ కాలేజ్ (టి.టి.డి), (వింగ్– ఏ), నియర్ బాలాజీ కాలనీ, తిరుపతి.
6. 50005 – శ్రీ పద్మావతి గర్ల్స్ హై స్కూల్, టి.టి.డి వెస్ట్ చర్చి రోడ్డు బాలాజీ కాలనీ. తిరుపతి
7. 50011 – శ్రీ గోవిందరాజ స్వామి ఆర్ట్స్ కాలేజ్ (టి.టి.డి), (వింగ్ – ఏ) తిరుచానూరు రోడ్ , తిరుపతి.
8. 50012 – శ్రీ గోవిందరాజస్వామి ఆర్ట్స్ కాలేజ్ (టి.టి.డి) (వింగ్ – బి) తిరుచానూరు రోడ్డు, తిరుపతి
9. 50009 – శ్రీ గోవింద రాజ స్వామి హై స్కూల్ , టిటిడి అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్ ఎదురుగా, కేటి రోడ్డు తిరుపతి.
10. 50010 – ఎస్పి గవర్నమెంట్ పాలిటెక్నిక్, టిటిడి అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్ ఎదురుగా కేటి రోడ్డు, తిరుపతి.
11. 50020 – ఎస్.వి ఓరియంటల్ డిగ్రీ, పి.జి కాలేజ్, కె.టి.రోడ్ , టిటిడి అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్ ఎదురుగా, కెటి రోడ్డు తిరుపతి.
12. 50024 – ఎస్.వి.యు కాలేజ్ ఆఫ్ సైన్సెస్. నియర్ ఎస్వియు ఆడిటోరియం. ఎస్ వి యూనివర్సిటీ తిరుపతి.
13. 50037 – లిటిల్ ఏంజెల్స్ హై స్కూల్, యశోద నగర్, కేటి రోడ్డు. తిరుపతి

ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి నరసింహులు, తిరుపతి ఆర్డీవో రామ్మోహన్, తిరుపతి అడిషనల్ ఎస్పీ శ్రీనివాస రావు, తిరుపతి మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ చరణ్ తేజ్, డి ఎం అండ్ హెచ్ ఓ బాలకృష్ణ నాయక్, డ్వామా పిడి శ్రీనివాస రావు, డి.ఆర్.డి.ఏ పిడీ శోబన్ బాబు, ఏ.పి.ఎస్.పి.డి.సి.ఎల్ సురేంద్ర నాయుడు, జిల్లా కో-ఆపరేటివ్ అధికారిని శ్రీమతి లక్ష్మీ, ఏపిఎస్ఆర్టిసి రీజినల్ మేనేజర్, పోస్టల్ అధికారులు, జిల్లా అధికారులు మరియు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## శివయ్య సేవలో కడప జిల్లా కలెక్టర్ శ్రీధర్

**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్‌న్యూస్:**



శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంనకు కడప జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ కుటుంబ సభ్యులతో విచ్చేశారు. వారిని దేవస్థానం అధికారులు స్వాగతం పలికి జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి ప్రత్యేక దర్శనం చేయించారు.

## టీడీపీ నాయకుడిని పరామర్శించిన పులివర్తి వినీల్ బాబు

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** చిన్నరామాపురం పంచాయతీ, భీమవరం గ్రామానికి చెందిన టిడిపి



నాయకుడు మాజీ ఎంపీటీసీ హేమాద్రి నాయుడు అనారోగ్యంతో బాధపడు తున్న విషయం స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న ఎమ్మెల్యే పులివర్తి నాని కుమారుడు పులివర్తి వినిల్‌బాబు ఆసు పత్రికి వెళ్లి చికిత్స పొందు తున్న హేమాద్రి నాయుడుని పరామర్శించి, వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. త్వరితగతిన కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పల్లినేని సుబ్రమణ్యం నాయుడు, బాలకృష్ణమూర్తి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భర్త అత్త వేధింపులతో వివాహిత మృతి

**బంగారుపాళ్యం, మేజర్‌న్యూస్:** మండలం కేంద్రంలోని తంబుగానిపల్లి పంచాయతీ కొత్త వెంకటాపురం గ్రామానికి చెందిన ఉదయ్ కిరణ్



భార్య నందిని (21) శుక్రవారం ఉదయం 7:30 గంటలకు ఇంటిలో ఎవరూ లేని సమయంలో లోపల గేడియపెట్టుకొని ఇంటిలో ఉన్న బీరువా కొక్కికి చున్నితో ఉరివేసుకొని చనిపోయింది. ఇంటి లోపల ఏదో శబ్దం రావడంతో చుట్టుపక్కల వారు మెయిన్ డోర్ పగలగొట్టి ఉరి నుండి పక్కకు తీసి బంగారుపాళ్యం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువస్తుండగా మార్గమధ్యంలో చనిపోయినట్లు స్థానికులు తెలిపారు. ఈమె ఉరి వేసుకోవడానికి కారణం భర్త ఉదయ్ కిరణ్ అత్త బుజ్జి పెళ్లయి మూడు సంవత్సరాలు పైబడిన ఇంతవరకు పిల్లలు పుట్టలేదని ఈమెను శారీరకంగా మానసికంగా వేధించడంతో జీవితంపై విరక్తి చెంది ఉరి వేసుకున్నట్లు నందిని తల్లి లావణ్య, తండ్రి రెడ్డప్ప తెలిపారు. వీరిది పెనుమూరు మండలం మఠంపల్లి గ్రామం నందిని తల్లి లావణ్య ఫిర్యాదు మేరకు ఈ కేసును నమోదు చేసినట్లు, ఈ కేసు నందు ముద్దాయిలుగా ఉదయ్ కిరణ్, బుజ్జిలను ముద్దాయిలుగా చేర్చినట్లు సిఐ కత్తి శ్రీనివాసులు తెలిపారు.

## శ్రీసాయి మోటార్స్ హీరో షోరూం ప్రారంభం

**బంగారుపాళ్యం, మేజర్‌న్యూస్:** మండలంలో శ్రీసాయి మోటార్స్ హీరో షోరూంను ప్రారం



భించిన హీరో జోనల్ సర్వీస్ మేనేజర్ సురేష్, భాష్యం వంశి. ఈ కార్యక్రమంలో దీపక్‌నాయర్ ఏరియా సేల్స్ మేనేజర్' మహేంద్రన్ ఏరియా సర్వీస్ మేనేజర్, మోహన్ రెడ్డి ఎండీ పృథ్వి హీరో షోరూం, పూర్ణ చంద్ర రావు డీలర్ నెట్వర్క్ మేనేజర్, తెలుగుదేశం పార్టీ నాయకులు భాష్యం వంశి పాల్గొన్నారు. అనంతరం పూర్ణచంద్ర రావు మాట్లాడుతూ బంగారుపాళ్యం చుట్టుపక్కల ఉన్న ప్రజలకు ఇది ఒక గొప్ప అవకాశం మన మండలంలో హీరో మోటార్స్ వారు శ్రీ సాయి మోటార్స్ షోరూమ్‌ను ప్రారంభించడం గొప్ప సూచకమన్నారు. ఇక్కడ అన్ని వాహనాలు సరసమైన ధరలకు లభించును అన్ని మోడల్స్ శ్రీసాయి మోటార్స్ నందు లభించునన్నారు. శ్రీసాయి మోటార్స్ హీరో షోరూంలో మొదటి వాహనంను కొనుగోలు చేసిన భాష్యం వంశికి శ్రీసాయి మోటార్స్ ప్రోపరేటర్ శ్రీవత్సవ కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం భాష్యం వంశీ మాట్లాడుతూ మా మండలంలో ఇలాంటి షో రూమ్ రావడం మండల ప్రజలకు ఎంతో సంతోషంగా ఉందని ఈ సదా అవకాశాన్ని 41 పంచాయతీలో ఉన్న గ్రామ ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు.

## నూతన తహసీల్దార్‌ని సన్మానించిన భరణి బాస్

**వరదయ్యపాలెం, మేజర్‌న్యూస్:** నూతన తహసీల్దార్ సుధీర్‌రెడ్డిని అంబేద్కర్ నేషనల్ కాంగ్రెస్ తిరుపతి జిల్లా అధ్యక్షులు భరణి బాస్ శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలిపి శాలువాతో సత్కరించారు అదేవిధంగా మండలంలో ఉన్న ప్రజలకు రెవిన్యూ పరమైన సమస్య లను పరిష్కారించి, ఇంటి స్థలం లేని వారికి స్థలం కేటాయించి పెండింగ్‌లో పలు రైతుల సమస్యలను తీర్చి ఆదుకోవాలని, మండల అభివృద్ధికి కృషి చేయాలనీ కోరారు తహసీల్దార్ సుదీర్ రెడ్డి స్పందిస్తూ ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించడమే నా ప్రధాన



కర్తవ్యంగా భావిస్తున్నామన్నారు. సమర్థవంతంగా పని చేసి ప్రజలు ఇచ్చే ప్రతి వినతి పత్రమును క్షుణ్ణంగా పరిశీలించి ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తారని హామీ ఇచ్చారు.

## ఎఫ్ఆర్టీఐ నాయకులు, పోలీస్ శాఖ, దేవాదాయ శాఖ అధికారులతో సమావేశం



**తిరుపతి, మేజర్‌న్యూస్:** ఫోరం ఫర్ ఆర్టీఐ నేషనల్ ప్రెసిడెంట్ పి.చంద్రమోహన్ సూచనల మేరకు నేషనల్ జాయింట్ సెక్రటరీ కుప్పాల అజయ్ ప్రసన్నకుమార్ అధ్యక్షతన, తిరుపతి ఎఫ్ఆర్టిఐ జోనల్ ఆఫీస్‌లో రాయలసీమ తిరుపతి జిల్లా, పట్టణ, మండల, రూరల్ నాయకత్వ టీమ్స్, ఆక్టివ్ మెంబెర్స్ మీటింగ్‌లో ఫోరం ఫర్ ఆర్టీఐ నాయకులు, కార్యకర్తలకు వివిధ లీగల్ విషయాల మీద అవేర్నెస్ మీటింగ్ జరిగింది. మీటింగ్ అనంతరం ఎఫ్ఆర్టీఐ నాయకులు, గంగమ్మ దేవస్థాన ఈఓ జయచంద్ర, ఈస్ట్ డీఎస్పీ ఎం.భక్తవత్సలంలను, పలువురు అధికారులను కలసి ఇండియా పాకిస్తాన్ వార్ ఉద్రిక్త పరిస్థితులలో ప్రజలందరి మధ్య స్నేహ పూర్వక వాతావరణం కల్పించటంలోనూ, ప్రతిష్టాత్మకమైన తిరుపతి గంగమ్మ జాతరలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగ



కుండా, భారతదేశంలోనే ఒక పవిత్ర పుణ్యక్షేత్రమైన తిరుపతిలో ఎస్పి హర్షవర్ధన్‌రాజు నేతృత్వంలో శాంతి భద్రతలు నెలకొల్పినందుకు, ఫోరం ఫర్ ఆర్టీఐ తరపున సంబంధిత అన్ని శాఖల అధికారులకు, వాలంటీర్స్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎన్.రేవతి, జిల్లా జనరల్ సెక్రటరీ వెంకట్, జిల్లా వైస్ ప్రెసిడెంట్ శ్రీధర్ రాయ్, ఎంప్లాయ్ ప్రెసిడెంట్ గుణశేఖర్, లీగల్ వింగ్ ప్రెసిడెంట్ మహాలక్ష్మి, కడప జిల్లా అధ్యక్షులు తిరుమల రెడ్డి, తిరుపతి జిల్లా, పట్టణ రూరల్, వివిధ శాఖల కార్యదర్శులు, ఉపాధ్యక్షులు పొన్న నాగరాజ రాయల్, వేణుగోపాల్, వెంకట రత్నం, రాజు, రూపేష్ బాబు, సర్వేశ్, తదితర ఎఫ్ఆర్టిఐ టీమ్ పాల్గొన్నారు.

## సర్వేలో పాల్గొన్న ఎంపీడీఓ

**వాకాడు, మేజర్‌న్యూస్:** సచివాలయాలు వాకాడు.2, నెల్లిపూడి సచివాలయం పరిధిలో జరుగుతున్న యోగ సర్వేలో ఎంపీడీఓ



శ్రీనివాసులు పాల్గొన్నారు, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నిర్వహిస్తున్న యోగ సర్వేలో ప్రతి ఒక్కరు విధిగా పాల్గొని వారి ఆరోగ్యాన్ని కాపాడుకోవాల్సిందిగా ఎంపీడీఓ కోరారు, మారుతున్న జీవన శైలిని దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరు కూడా తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఆరోగ్యమే మహాభాగ్యం అన్నారు. రోజులో కాసేపైనా యోగ చేసి నిండు నూరేళ్లు ఆరోగ్యంగా ఉండేందుకు ఇది ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని ఎంపీడీఓ తెలిపారు. నెల్లిపూడి సచివాలయ పరిధిలో ఉన్న ఎస్టీ కాలనీ నందు సర్వే నందు పాల్గొని యోగా గురించి వారికి అవగాహన కల్పించారు. ఆసక్తి ఉన్నవారు మండల కేంద్రంలో జూన్ 21వ తేదీ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా స్వచ్ఛందంగా పాల్గొనాలని తెలిపారు. ఇంకా యోగ పట్ల ఆసక్తి ఉన్నవారు జిల్లా స్థాయిలో, రాష్ట్రస్థాయిలో అనగా విశాఖపట్నంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ హాజరయ్యే జరగబోవు భారీ యోగా మహాసభలో పాల్గొనాలని తెలిపారు. ఈ సర్వేలో పంచాయతీ కార్యదర్శి ప్రవళిక డిజిటల్ అసిస్టెంట్ జితేంద్ర వెల్ఫేర్ అసిస్టెంట్ భాస్కర్ పాల్గొన్నారు.



## అర్హులను గుర్తించి ఇంటి పట్టాలను సిద్ధం చేయండి

### తహసిల్దార్ రాజశేఖర్‌కు ఎమ్మెల్యే ఆదిమూలం సూచన

**సత్యవేడు, మేజర్‌న్యూస్:** పలు పంచాయతీలలో స్థలాలు లేని నిరుపేదలను గుర్తించి వారికి ఇంటిపట్టాలను సిద్ధం చేయాలని ఎమ్మెల్యే ఆదిమూలం రెవెన్యూ అధికారులను కోరారు. శుక్రవారం వారపు సంత వద్ద ఇంటి స్థలాలు సంబంధించి తహసిల్దారు రాజశేఖర్‌తో ఆయన ప్రస్తావించారు. ఇరుగుళం,పేరడం,వానెల్లూరు పంచాయతీలలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూములను గుర్తించాలన్నారు. ఇందులో భాగంగా వానెల్లూరులో 16 ఎకరాల ప్రభుత్వ భూమి ఉందన్నారు. అలాగే ఇరుగుళంలో కూడా అందుబాటులో ఉన్న ప్రభుత్వ స్థలాలను గుర్తించి సర్వే చేయాలన్నారు. ఈ స్థలాలను ఇంటి స్థలాలు లేని అర్హులకు కేటాయించడానికి పట్టాలు సిద్ధం చేయాలని ఆయన తహసీల్దారును కోరారు. అలాగే మధనంబేడు,ఆంభాకం గ్రామాల్లో గత ప్రభుత్వ హయాంలో ఇచ్చిన లేఅవుట్లలో అనుకున్న స్థాయిలో గృహ నిర్మాణాలు జరగలేదన్నారు. అందువల్ల దళితులకు గ్రామస్తులు ఒక మధ్య ఎటువంటి వివాదాలు లేకుండా వీధులు ఏర్పాటు చేసి ఇంటి స్థలాలు కేటాయించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మాజీ మండల అధ్యక్షులు పరమశివం, మురళి( చికెన్ చిన్న), శశిమోహన్ నాయుడు, జడేరిబాబు, శివానందం జనసేన నాయకుడు బాల మురళీకృష్ణ, బిజెపి నాయకుడు మోహన్ బాబు,మండల అంబేద్కర్ అసోసియేషన్ అధ్యక్షులు రమణ, సభ్యులు అడ్వకేట్ రాజ పాల్గొన్నారు.

## ట్రాయ్ కాగ్ సభ్యుడిగా పావులూరు చిట్టిబాబు

### నిరంతర సేవలకు గుర్తింపుతో 10ఏళ్లుగా కొనసాగింపు



**తిరుపతి, మేజర్‌న్యూస్:** టెలికం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా(ట్రాయ్) కాగ్ సభ్యుడిగా పాల సముద్రం మండలం కృష్ణజిమ్మాపురం గ్రామానికి చెందిన పావులూరు చిట్టిబాబు నియమితులయ్యారు. ఆయన 2015 నుంచి ఈ పదవిలో కొనసాగుతూ నిరంతరం కమ్యూనికేషన్ రంగంలో వేలాదిమంది కస్టమర్లకు చేస్తున్న మెరుగైన సేవలకు గుర్తింపుగా 10వ ఏడాది కూడా ఆయననే నియమిస్తూ కేంద్ర ప్రభుత్వ శాఖలు ఉత్తర్వులు జారీ చేసాయి. ఈమేరకు శుక్రవారం చిట్టిబాబుకు న్యూ డిల్లీ నుంచి సీనియర్ రీసెర్చ్ ఆఫీసర్ నంద కిషోర్ చౌదరి నుండి ఆర్డర్స్ అందాయి. తనపై ఉన్న నమ్మకం, ప్రజలకు సేవచేసే అవకాశం 10వ సంవత్సరం కూడా రావడంతో ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాల పరిధిలోని టెలికాం వినియోగదారుల సమస్యల పరిష్కరణకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తానని ట్రాయ్ కాగ్ మెంబర్ చిట్టిబాబు తెలిపారు. నేటి ఆధునిక సమాజంలో కమ్యూనికేషన్ వ్యవస్థతో పాటు,టెక్నాలజీ అభివృద్ధి చెందుతున్న తరుణంలో వినియోగదారులకు సదస్సులు, సమావేశాలు నిర్వహించి సమాచార రంగాన్ని బలోపేతం చేయడానికి కృషి చేస్తానని తెలిపారు ఇదేకాకుండా కేబుల్ ప్రసారాల వ్యవస్థతో పాటు ప్రభుత్వ రంగ సంస్థ అయిన బీఎస్ఎన్ఎల్, కార్పొరేట్ టెలికాం కంపెనీస్ నుంచి సేవలు పొందుతున్న కోట్లాదిమంది వినియోగదారులకు కూడా సూచనలు, సలహాల ద్వారా మెరుగైన సేవలను అందించేందుకు కృషి కొనసాగిస్తానని వివరించారు.

# మా పదవులకు రాజీనామా చేస్తాం.. మీరు చేస్తారా..?

**- వైఎస్ఆర్సీపీ ఎంపీటీసీల మద్దతుతో గెలిచాం, మీ దయతో కాదు**
**- మేమే గెలిచామా..? మీరు ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తారా...?**
**- ఎమ్మెల్యే నాని మా సవాల్‌ను స్వీకరిస్తే ప్రెస్‌క్లబ్ వేదికగా రాజీనామాలు చేద్దాం**
**- ఎమ్మెల్యే నానికి తిరుపతి రూరల్ ఎంపీపీ**
**- మూలం చంద్రమోహన్ రెడ్డి సవాల్**

**తిరుపతి ప్రెస్ క్లబ్, మేజర్ న్యూస్ :** మా పదవులకు రాజీనామా చేస్తాం.. మీరు కూడా ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయండి.. మీ దయతో మేం గెలవలేదు.. నిజాయతీ పరులైన మా వైఎస్ఆర్‌సీపీ ఎంపీటీసీల మద్దతుతో ఎంపీపీగా, వైస్‌ఎంపీపీలుగా గెలిచాం.. మీరు అన్నట్టు మీ గేట్లు తెరవండి.. మా ఎంపీటీసీల మద్దతుతో మరొక్కసారి మేమే గెలిచి చూపిస్తాం.. మీరు అన్నట్టుగా మీరు గెలిస్తే అతిపెద్ద మండలంలో కీలకమైన మూడు పదవులు మీకు వస్తాయి.. మేమే గెలిచామా..? మీరు మీ ఎమ్మెల్యే పదవిని వదిలేయాలి.. మా సవాల్‌ను మీరు స్వీకరిస్తే తిరుపతి ప్రెస్‌క్లబ్ వేదికగా అందరూ పదవులకు రాజీనామాలు చేద్దాం.' అంటూ తిరుపతి రూరల్ ఎంపీపీ మూలం చంద్రమోహన్ రెడ్డి, వైస్ ఎంపీపీలు వేముల యశోద, విడుదల మాదవరెడ్డిలు చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నానికి సవాల్ విసిరారు.



తిరుపతి రూరల్ మండలం పరిధిలోని చంద్రగిరి నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో గురువారం జరిగిన పార్టీలో చేరిక కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ తిరుపతి రూరల్ మండలంలో మొన్న జరిగిన ఎంపీపీ ఎన్నికల్లో మేం గేట్లు తెరచుంటే వైఎస్ఆర్‌సీపీ ఎంపీటీసీలు అందరూ మా దగ్గరకు వచ్చేవారు. ఆ ఎంపీపీ కూడా మాదే అయ్యేది అనటం పట్ల ఆ ముగ్గురు ఫైర్ అయ్యారు. శుక్రవారం తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ తాము నిజాయతీగా మా పార్టీకి చెందిన ఎంపీటీసీల మద్దతుతో ఎంపీపీగా గెలిచామన్నారు. చంద్రగిరి నియోజకవర్గంలోనే అతిపెద్ద మండలమైన తిరుపతి రూరల్ ఎంపీపీగా, వైస్ ఎంపీపీలుగా మేం ఎక్కడా రాజకీయాలకు తావు లేకుండా ప్రజలకు సంక్షేమం, అభివృద్ధి పనులు చేస్తుంటే బాధ్యత కలిగిన ఎమ్మెల్యేగా పులివర్తి నాని పనికిమాలిన రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత పల్లెల్లో అభివృద్ధి పది రూపాయలు కూడా ఇవ్వలేదని, అయినా సరే మీరు ఎమ్మెల్యేగా పల్లెల్లె అనేక పనులకు ప్రారంభోత్సవాలు చేస్తూ హడావుడి చేస్తున్నారు, అవన్నీ గత ప్రభుత్వంలో మా పార్టీ ఎమ్మెల్యే చెవిరెడ్డి నిధులు తీసుకువచ్చిన పనులేనన్న విషయం గుర్తుంచుకోవాలన్నారు. చివరగా తమ సవాల్‌ను ఎమ్మెల్యే నాని స్వీకరించి రాజీనామాకు ముందుకు వస్తే తిరుపతి ప్రెస్‌క్లబ్ వేదికగా తమ పదవులు వదులుకునేందుకు తాము సిద్ధంగా వున్నట్లు వారు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో వైఎస్ఆర్‌సీపీ మండల అధ్యక్షులు మునీశ్వరరెడ్డి, జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు చిన్నియాదవ్, పేరూరు సర్పంచ్ దామినేటి కేశవులు పాల్గొన్నారు.



## అన్నా క్యాంటీన్లలో నాణ్యమైన ఆహారం అందించండి : కమిషనర్ ఎన్.మౌర్య

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ప్రజలకు అన్నా క్యాంటీన్ల ద్వారా నాణ్యమైన ఆహారం అందించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య నిర్వాహకులను ఆదేశించారు. శుక్రవారం ఉదయం నగరంలోని అన్నా క్యాంటీన్లను, తిమ్మినాయుడు పాలెం వద్ద అభివృద్ధి పనులతో పాటు పారిశుద్ధ్యంను అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో నాలుగు ప్రాంతాల్లో నిర్వహిస్తున్న అన్నా క్యాంటీన్లలో పేద ప్రజలకు నాణ్యమైన ఆహారం అందించాలని అన్నారు. క్యాంటీన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. తిమ్మినాయుడు పాళెం ప్రజలకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సీసీ రోడ్లు ఏర్పాటు చేయాలని, పెండింగ్లో ఉన్న డ్రైనేజీ కాలువ పనులు త్వరగా త్వరగా పూర్తి చేయాలని అన్నారు. వీధి దీపాలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. కమిషనర్ వెంట డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజనీర్ గోమతి, ఏసిపి మూర్తి, డి.ఈ. రమణ, శిల్పా, సర్వేయర్ కోటేశ్వర రావు, శానిటరీ సూపర్ వైజర్ సుమతి తదితరులు ఉన్నారు.

## వేడుకగా భకాసుర బండి కుంభం



**బంగారుపాళ్యం, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని. చీకూరుపల్లి గ్రామంలో వెలసిన శ్రీకృష్ణ దేవ స్థానం ముందు ఏటా జరుగుతున్న మహాభారత యజ్ఞంలో భాగంగా హరికథ కార్యక్రమం నిర్వహిస్తూ శుక్రవారం భకాసుర బండి కుంభం కార్యక్రమం చేపట్టారు.ముందుగా పూలు మామిడి ఆకులతో అలంకరించిన బండికి గ్రామస్తులు పూజలు నిర్వహించి భీముని వేశధారి బండి పైనుండి అరుస్తూ మేళం కొట్టుకుంటూ ముందుకు సాగారు.గ్రామస్తులు పిండివంటలతో కుంభం తీసుకువచ్చి దీపాలు వెలిగించి బండి చుట్టూ ప్రదక్షిణలు చేసి బండిలో వేయడం జరిగింది. ఈ బండి కుంభం కార్యక్రమం చీకూరుపల్లి, కె.జి.సత్రం, సి.ఆర్.కాలనీ, కల్లూరుపల్లి, పమినివాండ్లఊరు, కాటప్పగారిపల్లి గ్రామాల మీదుగా సాగింది. గురువారం రాత్రి నుండి మహాభారతం తమిళ నాటకం జరుగునని నిర్వాహకులు తెలిపారు.

## శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంకు ట్రే బాక్సులు విరాళం

**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్‌న్యూస్ :** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంనకు ప్రసాదం పోటుకి సంబంధించిన లడ్డు పులిహోర సరఫరా చేసే ట్రేలు 100 గ్రైండర్ వాటి విలువ 91,000 రూపాయలు విలువ చేసే వస్తువులను విరాళంగా దేవస్థానానికి అందజేశారు. నెల్లూరు జిల్లా వెంకటాచల మండలం, పూడిపర్తి గ్రామం వాస్తవ్యులు సారంగం రామచంద్రయ్య సారంగం ప్రమీలమ్మ అనే భక్తులు శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంనకు విరాళంగా డిప్యూటీవో ఎన్.ఆర్ కృష్ణారెడ్డికి అందజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈవోఎన్.ఆర్ కృష్ణారెడ్డి, సూపర్డెంట్ నాగభూషణం యాదవ్, దేవస్థానం అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.





## అక్రమ మైనింగ్‌పై ఢిల్లీలోని కేంద్ర మైనింగ్ సెక్రటరీకి ఫిర్యాదు చేసిన నేదురుమల్లి

**వెంకటగిరి, మేజర్‌న్యూస్:** ఢిల్లీలోని కేంద్ర మైనింగ్ సెక్రటరీ శ్రీ కాంతారావుని తిరుపతి ఎంపీ గురుమూర్తితో కలిసి వెంకటగిరి నియోజకవర్గంలోని సైదాపురం మండలంలో జరుగుతున్న అక్రమ మైనింగ్ పై ఫిర్యాదు చేసిన వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి.ఈ ఫిర్యాదు పై స్పందించిన మైనింగ్ సెక్రటరీ శ్రీ కాంతారావు తక్షణమే వివరాలు తెప్పించుకొని తగు చర్యలు తీసుకుంటా మని హామీ ఇచ్చారు.ఈ ఫిర్యాదును మైనింగ్ మంత్రి శ్రీ కిషన్ రెడ్డికి,సహాయ మంత్రి,సతీష్ చంద్ర దుబేకి ఈమెయిల్ ద్వారా ఫిర్యాదు చేయడం జరిగిందని, అక్రమ మైనింగ్ పై తుది వరకు అంచల వారీగా పోరాటం చేస్తామని వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త శ్రీ నేదురు మల్లి రామ్ కుమార్ రెడ్డి తెలియజేశారు.

## ప్రజా సమస్యలు సకాలంలో పరిష్కరించాలి

**- ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్**

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** ప్రజా సమస్యలను సకాలంలో పరిష్కరించాలని ఎమ్మెల్యే గురజాల జగన్ అధికారులను ఆదేశించారు. చిత్తూరు శాసనసభ్యులు గురజాల జగన్ మోహన్ కార్యాలయం "ప్రజా దర్బార్ లో" శుక్రవారం నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రజల నుంచి వినతులు, ఫిర్యాదులు స్వీకరించారు. వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సమస్యలపై అక్కడికక్కడే సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించేందుకు చర్యలు తీసుకున్నారు. శుక్రవారం నాటి కార్యక్రమంలో మొత్తం 64 వినతులు, ఫిర్యాదులు అందాయి. వీటిని సంబంధిత శాఖల అధికారులకు అందించారు. ప్రజల నుంచి అందిన వినతులు, ఫిర్యాదులను సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ చేసి, పరిష్కరించి నివేదికలను సమర్పించాలని మేయర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మేయర్ ఎస్ అముద, ఎంఈ వెంకటరామి రెడ్డి, ఎంహెచ్వో డా. లోకేష్, గుడిపాల, చిత్తూరు రూరల్ తహశీల్దార్లు జయంతి, లోకేశ్వరి, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.



## తిరుమలలో టీటీడీ ఈఓ ఆకస్మిక తనిఖీ

**తిరుమల, మేజర్‌న్యూస్:** టిటిడి ఈఓ శ్యామలారావు తిరుమలలోని సహజ శిలా తోరణం మరియు చక్ర తీర్థాన్ని శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు.తన తనిఖీలో భాగంగా ఈ ప్రాంతాలలో పార్కింగ్, శుభ్రత, మొదలైన అంశాలను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం ఆయన చక్ర తీర్థం రాతి కొండలో చెక్కి ఉన్న శ్రీ సుదర్శన చక్రత్తాళ్వార్, నరసింహ స్వామి, ఆంజనేయ స్వామి ప్రతిమలను, అక్కడే ఉన్న శ్రీ శివుని సాన్నిధ్యాన్ని కూడా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆ ప్రాంగణంలో పరిశుభ్రత మెరుగు పరచాలని ఆయన సంబంధిత అధికారులను ఆదేశించారు.ఆరోగ్య శాఖ డిప్యూటీ ఈఓ సోమన్ నారాయణ, ఆరోగ్య అధికారి డాక్టర్ మధుసూధన్, టిటిడి అటవీ శాఖ సిబ్బంది, ఇతరులు కూడా హాజరయ్యారు.



## టీటీడీకి విరాళంగా మరో కియోస్క్ యంత్రం

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుపతిలోని శ్రీ కోదండరామ స్వామి ఆలయా నికి శుక్రవారం ఉదయం కియోస్క్ యంత్రాన్ని సౌత్ ఇండియన్ బ్యాంక్ విరాళంగా అందించింది.క్యూ ఆర్ కోడ్ యంత్రంతో యూపిఐ మోడ్ లో రూ. లక్ష వరకు భక్తులు విరాళంగా అందజేయవచ్చు. ఇప్పటికే సౌత్ ఇం డియన్ బ్యాంక్ ప్రతినిధులు ఒక కియోస్క్ మిషన్ అందించగా తిరుమల మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాదాలు భవనంలో అందుబా టులో ఉండగా, శుక్రవారం ఇచ్చిన మిషన్‌ను తిరుపతి శ్రీ కోదండరామ స్వామి ఆలయంలో ఉపయోగం లోకి రానుంది. కియోస్క్ మిషన్ లను తిరుమల అన్నదానం, పద్మావతీ గెస్ట్ హౌస్, సీఆర్వో ఆఫీస్, దేవుని కడప, తిరుపతి శ్రీ గోవిందరాజస్వామి ఆలయం, అమరావతి, ఒంటిమిట్ట, శ్రీ పద్మావతీ అమ్మవారి ఆలయం, వకుళామాత ఆలయం, కపిలతీర్థం ఆలయం, హైదరాబాద్, చెన్నై , బెంగళూరు, విజయవాడ లలో టిటిడి వినియోగిస్తోంది. ఈ కార్యక్రమంలో సౌత్ ఇండియన్ బ్యాంక్ ప్రతినిధులు ఏ.వి.నిరంజన్, ఆలయ డిప్యూటీ ఈవో బి. నాగరత్న, ఐటీ డిజీఎం బి.వేంకటేశ్వర్లు, ఏఈవో బి. రవి తదితరులు పాల్గొన్నారు.



# టీడీపీ ఆవిర్భావమే ఒక సంచలనం

## - కుప్పంలో ఘనంగా టిడిపి మినీ మహానాడు

**కుప్పం,మేజర్ న్యూస్:** టీడీపీ ఆవిర్భావమే ఒక గొప్ప సంచలనం.నేడు దేశ రాజకీయాలను ప్రభావితం చేయగలుగుతుందంటే అది స్వర్గీయ ఎన్టీఆర్ కృషి ఫలితమే.అరవై ఏళ్ల వయస్సులో పార్టీ స్థాపించి ప్రజలకు ఎనలేని సేవలందించిన ఎన్టీఆర్ స్ఫూర్తిని సీఎం నారా చంద్రబాబునాయుడు కొనసాగిస్తున్నారు.' అని కంచర్ల శ్రీకాంత్,పి.ఎస్.మునిరత్నం, టీటీడీ బోర్డు మెంబెర్ శాంతరాం, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ సురేష్ బాబు అన్నారు.గురువారం కుప్పం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మినీ మహానాడు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి టిడిపి మున్సిపల్ పార్టీ అధ్యక్షులు రాజ్ కుమార్ అధ్యక్షత వహించారు.తొలుత టిడిపి జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఎన్టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కడప జిల్లా పరిధిలో ఈ నెల 27,28,29, తేదీల్లో జరిగే రాష్ట్ర మహానాడు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్,ఏపీఎస్ఆర్టీసి వైస్ చైర్మన్ పి.ఎస్.మునిరత్నంలు కోరారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్యకర్తలు తెలుగుదేశం పార్టీకి పట్టుకొమ్మలన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం సమపాళ్లలో నడుస్తున్నాయన్నారు. రాష్ట్ర అభ్యున్నతికి ఎన్టీఆర్ చేసిన త్యాగాలు మరువలేనివన్నారు. రాష్ట్ర కీర్తి ప్రతిష్టలను ఎన్టీఆర్ ప్రపంచ స్థాయిలో చాటి చెప్పారన్నారు.ఐదేళ్ల అరాచకపాలనలో టీడీపీ నేతలను, కార్యకర్తలను అనేక ఇబ్బందులు పెట్టాడని, వాటన్నింటినీ తట్టుకుని, నిలబడి అధికారం సాధించుకున్న తర్వాత జరుగుతున్న తొలి మహానాడు ఇది అని వారు అన్నారు.ఎన్టీఆర్ సంక్షేమానికి బాటలు వేస్తే, సీఎం చంద్రబాబునాయుడు సంక్షేమంతో పాటు అభివృద్ధికి బాటలు వేస్తున్నారని, దేశంలోనే కృష్ణా - గోదావరి నదులను అనుసంధానం చేసిన మార్గదర్శకుడు చంద్రబాబు అని అన్నారు. మహానాడు జయప్రదంలో భాగంగా టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు మినీ మహానాడు కార్యక్రమాన్ని నిర్వహించినట్టు తెలిపారు. ఇందులో భాగంగా కార్యకర్తల అభిప్రాయాలను సేకరించి, వారి అభిప్రాయాలకు అనుగుణంగా 9 రకాల ప్రతిపాదనలు చేశారు. అలాగే కుప్పం ప్రాంత అభివృద్ధిపై సుదీర్ఘ చర్చ జరిపి, కార్యకర్తల అభిప్రాయాలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి, కుప్పం ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తామని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిటిడి పాలకమండలి సభ్యులు శాంతారామ్, మాజీ శాసనమండలి సభ్యులు గౌనివారి శ్రీనివాసులు, నాయకులు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సత్యేంద్ర శేఖర్, ప్రతాప్, కౌన్సిలర్ సోమశేఖర్, నాలుగు మండలాల టిడిపి అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.






## బూత్ లెవెల్ ఏజెంట్లను త్వరగా నియమించుకోండి

### - నియోజకవర్గ ఓటరు నమోదు అధికారి, కమిషనర్ ఎన్.మౌర్య

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి నియోజకవర్గ పరిధిలోని అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు బూత్ లెవెల్ ఏజెంట్లను త్వరగా నియమించుకోవాలని తిరుపతి నియోజకవర్గ ఓటరు నమోదు అధికారి, కమిషనర్ ఎన్.మౌర్య అన్నారు. రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ఆదేశాల మేరకు శుక్రవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఓటరు నమోదు అధికారి మాట్లాడుతూ అన్ని రాజకీయ పార్టీల తరపున బూత్ లెవెల్ ఏజెంట్లను త్వరగా నియమించుకోవాలన్నారు. ఇప్పటి వరకు ప్రజల నుండి వచ్చిన అన్ని దరఖాస్తులను పరిశీలించా మని, వాటి వివరాలు అందుబాటులో ఉంచామని తెలిపారు. బి.ఎల్. ఓ.లు ఇంటింటి సర్వే చేసి నివాసాలు మారిన వివరాలు సేకరించి ఫారం-8 అప్లై చేశామని, ఇంకా ఏవైనా ఉంటే తమ దృష్టికి తీసుకు రావాలని ప్రతినిధులను కోరారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, సిబ్బంది పాల్గొన్నారు.



## దర్శన క్యూలైన్లలో అదనపు ఈఓ ఆకస్మిక తనిఖీలు

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమలలో భక్తుల రద్దీ పెరగడంతో టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరి శుక్రవారం వేకువజామున దర్శన క్యూలైన్లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. కృష్ణతేజ విశ్రాంతి భవనం వద్ద క్యూలైన్లలో శ్రీవారి సేవకులు పంపిణీ చేస్తున్న అన్న ప్రసాదాలు, పాలు, తాగునీటిపై ఆరా తీసి టీటీడీ కల్పిస్తున్న సౌకర్యాలపై భక్తుల నుండి అభిప్రాయాలు తెలుసుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ ఆకస్మిక తనిఖీల్లో అదనపు ఈవో వెంట డిప్యూటీ ఈవో (హెల్త్) సోమన్ నారాయణ ఉన్నారు.

## కాణిపాకం గణనాథుని సేవలో గుంటూరు జిల్లాఎస్పీ

**ఐరాల మేజర్‌న్యూస్:** కాణిపాకం స్వయంభూ శ్రీ వ రసిద్ధి వినాయక స్వామి వారని గుంటూరు జిల్లా సూపర్ డెంట్ ఆఫ్ పోలీసు సతీష్ కుమార్ కుటుంబ సమేతంగా శుక్రవారం ఉదయం దర్శించుకున్నారు, స్వామి వారి సందర్శ నార్థం విచ్చేసిన వారికి ఆలయ సాంప్రదాయ ప్రకారం రాజగోపురం వద్ద ఆలయ సూపర్ డెంట్ వాసు, వేదపండితులు, అర్చకులు స్వాగతం పలికారు. అనంతరం వారు స్వామి వారి సేవలో పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తరువాత ఆలయ అశ్వరచన మండపంలో వేదపండితులచే అశ్వరచన చేసిన తరువాత ఆలయ సూపర్ డెంట్ వాసు చేతులు మీదగా స్వామి వారి తీర్ధ ప్రసాదాలు, చిత్రపటాలు,శేష వస్త్రాలు,అందజేశారు.ఈ కార్యక్రమంలో టెంపుల్ ఇన్ స్పెక్టర్. బాలాజీ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.



## ఎస్వీ అన్నప్రసాదం ట్రస్టుకు రూ.17 లక్షల విరాళం

**తిరుమల, మేజర్‌న్యూస్:** హైదరాబాద్‌కు చెందిన పవర్ మెక్ ప్రాజెక్ట్ లిమిటెడ్ ఎండీ సత్య రోహిత్ ఎస్వీ అన్న ప్రసాదం ట్రస్టుకు శుక్రవారం రూ.17 లక్షలు విరాళంగా అందించారు. ఈ మేరకు శ్రీవారి ఆలయంలోని రంగనాయకుల మండపంలో టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరికి విరాళం డీడీని అందజేశారు. ఈ విరాళాన్ని భక్తులకు మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్న ప్రసాద భవనంలో ఒక పూట మధ్యాహ్నం భోజనం వడ్డించేందుకు ఉపయోగించాలని దాత కోరారు.



# బాధితులకు అండగా సీఎం సహాయ నిధి

## - రూ.13.21 లక్షలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్

**చిత్తూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** సీఎం సహాయనిధి సొమ్ములు బాధితులకు అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ చెప్పారు. శుక్రవారం ఎమ్మెల్యే వారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్న పది మంది లబ్ధిదారులకు రూ.13,21,244 లక్షల విలువైన చెక్కులను పంపిణీ చేశారు. వివిధ ఆరోగ్య సమస్యలతో బాధపడుతూ.. ఆసుపత్రిలో చికిత్స పొందిన వారికి సీఎం సహాయ నిధి నుండి ఆర్థిక సాయం అందించడం వల్ల ఆర్థిక భరోసా కలుగుతుందన్నారు. శుక్రవారం నాటి కార్యక్రమంలో చిత్తూరు నగరానికి చెందిన పి.విజయ రూ.2,67680, పి.షమీమ్ తాజ్ రూ.30,000, జి.గౌతమ్ కుమార్ రూ.50,916, పీఆర్ దుర్గ రూ.42,205, చిత్తూరు రూరల్ మండలానికి చెందిన వి.సంతానమ్మ రూ.1,73,382, కె.శంకర్ నాయుడు రూ.1,05,043, ఆర్.నాగరాజు రూ.1,18,881, ఎ.కృష్ణమూర్తి రూ.1,49,371, గుడిపాల మండలానికి చెందిన సి. వాసు మూర్తి రూ.1,80,280, ఎం.సోమశేఖర్ రూ.2,03,486 లకు చెక్కులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్, రఘు, మేషక్, వార్డు ఇన్చార్జిలు పాల్గొన్నారు.



# శ్రీవారి సేవలో పలువురు సినీ ప్రముఖులు

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. శుక్రవారం ఉదయం ప్రముఖ సినీ దర్శకుడు కే రాఘవేంద్రరావు, ప్రముఖ నిర్మాతలు బండ్ల గణేష్, కెవి రావులు స్వామివారిని అభిషేక సేవలో పాల్గొని ముక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం రంగనాయకుల వేదపండితులు వేదశీర్వచనం అందించగా ఆలయ అధికారులు పట్టు వస్త్రాలతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయం వెలుపల రాఘవేందర్రావు మీడియాతో మాట్లాడుతూ తన పుట్టినరోజు సందర్భంగా స్వామివారి అభిషేక సేవలో పాల్గొనడం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని అన్నారు. స్వామివారి సేవకు ఎల్లవేళలా ఉంటానని అన్నారు.

**శ్రీవారి అభిషేక సేవలో ఏపీ మంత్రి రాంప్రసాద్ రెడ్డి :** శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి దర్శించుకున్నారు. శుక్రవారం ఉదయం కుటుంబ సమేతంగా స్వామివారి అభిషేక సేవలో పాల్గొని ముక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం మంత్రికి ఆలయంలోని రంగనాయకుల మండపంలో వేద పండితులు వేదశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు.






## అక్కమ్మతల్లి జాతరలో ఎమ్మెల్యే

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** చిత్తూరు నగరపాలక పరిధిలో 190 రామాపురం గ్రామంలోని శ్రీఅక్కమ్మ ఆలయంలో శుక్రవారం జరిగిన జాతరలో ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ పాల్గొన్నారు. జాతర కోసం గ్రామానికి చేరుకున్న ఎమ్మెల్యే గురజాల జగన్ గ్రామస్తులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీఅక్కమ్మతల్లికి ఊరేగింపుగా వెళ్లి సారె సమర్పించారు. ఆలయంలో ప్రత్యేక పూజల నిర్వహించారు. గ్రామస్తులు ఎమ్మెల్యేకి పూలమాల, శాలువాతో సత్కరించారు.

## మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యే థామస్

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** ఎన్నికల ముందు ఇచ్చిన హామీని నిలబెట్టుకుని ప్రజల మన్నలను గంగాధర నెల్లూరు నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ వి ఎం థామస్ పొందారు. వెదురుకుప్పం మండలం దేవళంపేటలో చిత్తూరు-తిరుపతి వయా కొత్తపల్లి మిట్ట రహదారి చిద్రమై పోయింది. దీంతో బాట సారులు, వాహన శోధకులు పడరాని పాట్లు పడుతుండేవారు. రోడ్డు గుంతలమై ఉండడంతో వర్షం వస్తే వర్షపు నీటికి చెరువును తలపించేది. వీటన్నిటిని గమనించిన గంగాధర నెల్లూరు శాసనసభ్యులు డాక్టర్ వి ఎం థామస్ రోడ్డును బాగు చేయిస్తానని ప్రజలకు మాట ఇచ్చారు. మాట ప్రకారం దేవళంపేట సమీపంలో ఉన్న రోడ్డు ను సీసీ రోడ్డుగా ఏర్పాటు చేపించారు. దీంతో వర్షపు నీరు రోడ్డుపైకి రాకుండా చేయడంతో బాట సారులు, గ్రామస్తులు, పలువురు ఎమ్మెల్యే థామస్ ను అభినందించారు. ఎన్నికల మాటను నిలబెట్టుకున్నారని కొనియాడారు.

## సైనిక్ స్కూల్స్ ప్రవేశానికి విద్యార్థినుల ఎంపిక





**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** పట్టణంలోని జయరాం రావు వీధి శ్రీ సరస్వతి బాయ్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 6వ తరగతి విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు జనమాల గురు సాత్విక, ఎస్ గగన దేశ వ్యాప్తంగా సైనిక్ స్కూళ్లలో ప్రవేశం కొరకు ఏప్రిల్ 5వ తేదీ ఆల్ ఇండియా సైనిక్ స్కూల్ ప్రవేశ పరీక్ష నిర్వహించడం జరిగింది. ఈ పరీక్షల్లో శ్రీ సరస్వతి బాయ్ పురపాలక ప్రభుత్వ ఉన్నత పాఠశాల జయరాం రావు వీధిలో 6 తరగతి చదువుతున్న విద్యార్థులు సైనిక్ స్కూల్స్ ప్రవేశానికి అర్హత సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బృందాదేవి. ఉపాధ్యాయ బృందం వారికి అభినందనలు తెలియజేశారు. ఈ విజయాన్ని గురించి విద్యార్థులకు వివరిస్తూ వారి తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సహకారంతో ఇది సాధ్యమైందని తెలియజేశారు. ఈ విద్యార్థులు ఇంకా ఎంతో ఉన్నత స్థాయికి ఎదగాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు. పాఠశాల ఉపాధ్యాయ బృందం ఒక ప్రకటనలో తెలియజేశారు.

## వైకాపా నాయుడుకు పరామర్శ



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి తొట్టంబేడు మండల అధ్యక్షుడు ఉన్నం వాసుదేవ నాయుడు ఇటీవల అనారోగ్యం కారణంగా చికిత్స చేసుకొని ఇంట్లో విశ్రాంతిలో ఉన్నారు. వారిని శుక్రవారం శ్రీకాళహస్తి మాజీ శాసన సభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి, దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు తదితరులు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కోవి చంద్రయ్య నాయుడు, మాజీ పిఏసిఎస్ చైర్మన్ మణి నాయుడు, మాజీ బోర్డు మెంబర్ భాస్కర్, మణి, పగడాల రాజు, ఉత్తరాజీ శరవణ కుమార్, కంఠ ఉదయ్, మున్నా రాయల్, శ్రీవారి సురేష్, పఠాన్ ఫరీద్, ఫజల్,షేక్ గఫూర్, మొద్దు మూడి రవి, పెరుమాళ్, అస్లాం, జీవీకే రెడ్డి, బావాజీ, సాదిక్, యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

## మద్యం మత్తులో వ్యక్తి వీరంగం.. అరెస్ట్



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం టూ టౌన్ పోలీస్ స్టేషన్ సిబ్బంది శ్రీకాళహస్తి పట్టణం ఆర్టీసీ బస్టాండ్ వద్ద మద్యం మత్తులో వీర్ర వీగిన వ్యక్తిని అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా టూ టౌన్ పోలీసులు మాట్లాడుతూ అతడు ఫుల్లుగా మద్యం సేవించి మత్తులో ఉండడం జరిగింది. అతడిని స్టేషనకు తిసుకొని వెళ్లి ఊరు పేరు విచారించిన సరైన సమాధానం చెప్పలేదు. అతడు శ్రీ కాళహస్తిలో మేస్త్రి పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడని మాత్రం తెలిసినది. ఇతడు మత్తు నుండి చేరుకున్న తర్వాత కౌన్సిలింగ్ చేయడం జరుగుతుంది. అతనిపై పబ్లిక్ న్యూసెన్స్. ఓపెన్ బూసింగ్ కేసు నమోదు పరిచి గౌరవ కోర్టు నందు కూడా హాజరపరచడం జరుగుతుంది అని తెలిపారు.

## ఏర్పేడు పాఠశాల తనిఖీ చేసిన జిల్లా సమగ్ర అడిషనల్ ప్రాజెక్ట్ డైరెక్టర్

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా సమగ్ర శిక్ష జిల్లా అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ గౌరీ శంకర్ ఏర్పేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా విభిన్న ప్రతిభావంతులు అభివృద్ధి కొరకు సాంక్షన్ చేసినటువంటి ఆర్టిజం సెంటర్ మరియు సైన్స్ ల్యాబ్ కొరకు అవసరమైనటువంటి తరగతి గదుల పరిశీలన చేయడం జరిగింది. మండలంలో పిఎం శ్రీ లో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పల్లం ను పరిశీలించి త్వరితగతిన సైన్స్ ల్యాబ్, కిచెన్ గార్డెన్, అదనపు తరగతుల నిర్మాణమును ఈనెల చివరికి పూర్తి చేయాలని ఆదేశించడం జరిగినది. వీరుతోపాటు జిల్లా అధికారులైన అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ శివ శంకరయ్య. జిల్లా కోఆర్డినేటర్ చంద్రశేఖర్ పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు డి ప్రేమలత. ఏ దయాకర్ రెండు పాఠశాలలు ప్రధానోపాధ్యాయులు సునీత. ఆనంద్ ఉపాధ్యాయులు మోహన్ బాబు, లావణ్య లక్ష్మి, సీఆర్పీలు, ఎం ఐ ఎస్ డేటా ఎంట్రీ ఆపరేటర్, రిసోర్స్ టీచర్స్, పాల్గొనడం జరిగింది.



## హెూటల్ మేనేజ్ మెంట్ కోర్సులకు
# దరఖాస్తులు స్వీకరణ

చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్: స్టేట్ ఇన్సిట్యూట్ ఆఫ్ హెూటల్ మేనేజ్ మెంట్ క్యాటరింగ్ టెక్నాలజి, అప్లైడ్ న్యూట్రిషియన్ నందు 2025-26 సంవత్సరమునకు హెూటల్ మేనేజ్మెంట్ కోర్సులకు ధరఖాస్తుల జిల్లా పర్యాటక శాఖ అధికారి గౌరీ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు.తిరుపతి కేంద్రము లోని భారత పర్యాటక శాఖ ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖలచే సంయుక్తంగా నిర్వహించ బడుతున్న "స్టేట్ ఇన్సిట్యూట్ ఆఫ్ హెూటల్ మేనేజ్ మెంట్ క్యాటరింగ్ టెక్నాలజి అండ్ అప్లైడ్ న్యూట్రిషియన్ నందు 2025-26 సంవత్సరమునకు గాను బి.యస్.సి హెచ్ అండ్ హెచ్.ఎ 3 సంవత్సరాల డిగ్రీ కోర్సుకు ఇంటర్ 40 మార్కుల పైగా సాధించిన వారి నుండి ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని, ఈ కోర్సులో ఎఫ్ అండ్ బి ప్రొడక్షన్, ఎఫ్ అండ్ బి సర్వీస్, కరెంట్ ఆఫీస్ అండ్ హౌస్ కీపింగ్ నేర్పించి 4 నెలలు ప్రముఖ పైప్ స్టార్ హెూటల్లో ప్రాక్టికల్ ట్రైనింగ్ ఇవ్వబడునని, క్రాఫ్ట్ కోర్స్ ఇన్ ఫుడ్ ప్రొడక్షన్ పెటిసరి కోర్సునకు, యస్.యస్.సి. పాసైన వారి నుండి ధరఖాస్తులు కోరుచున్నామని, ఈ కోర్సులో ఒక సంవత్సరము పాటు దేశ విదేశాల వంటకములు నేర్పించి 6 నెలలు ప్రముఖ ఫైవ్ స్టార్ హెూటల్లో ప్రాక్టికల్ ట్రైనింగ్ ఇవ్వబడునని, సర్టిఫికేట్ కోర్స్ ఇన్ ఫుడ్ అండ్ బేవరేజ్ సర్వీస్ కోర్సునకు, యస్.యస్.సి పాసైన వారి నుండి ధరఖాస్తులు కోరుచున్నామని ఈ కోర్సులో ఐదు నెలల పాటు రెస్టారెంట్ బార్ సర్వీస్ నేర్పించి 1 నెల ప్రముఖ ఫైవ్ స్టార్ హెూటల్లో ప్రాక్టికల్ ట్రైనింగ్ ఇవ్వబడునని, ఈ కోర్సులు పూర్తి అయిన తరువాత ప్రముఖ ఫైవ్ స్టార్ హెూటళ్ళలో ఉద్యోగ అవకాశాలు, బ్యాంక్ లోన్ సదుపాయం, బాల బాలికలకు వేరువేరుగా హాస్టల్ సదుపాయం కలదని తెలిపారు.ఇందుకు సంబంధించిన ధరఖాస్తులు ఇతర ఏదైనా సమాచారం కొరకు 9701343846, 9700440604 అండ్ 9502113163 ద్వారా గాని సంప్రదించవలనని, పైన తెలుపబడిన కోర్సులకు 2025-26 విద్యా సంవత్సరంకు అప్లై చేసుకోని ఈ సదావకాశాన్ని వినియోగించుకుని తెలిపారు.




## మద్యం అధిక ధరలుకు అమ్మితే చర్యలు తప్పవు



**రేణిగుంట, మేజర్‌న్యూస్:** మద్యం అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తప్పవు. మద్యం నిర్వాహకులు, మద్యం దుకాణ వేళలో సమయపాలనతో ఉదయం పది గంటల నుండి రాత్రి పది గంటల వరకు అమ్మకాలు అమ్మకాలు జరపాలని సూచనలు జారీ చేశారు. శుక్రవారం రేణిగుంటలో మద్యం దుకాణం సందర్శించిన ఎక్సేంజ్ శాఖ ఎస్సై అంజలి ప్రసన్న మద్యం నిరాహాకులకు తగిన సూచనలు జారీ చేశారు. వీటితోపాటు ఎక్సేంజ్ శాఖ అధికారులు తనిఖీలు ఇచ్చిన నేపథ్యంలో నౌకరునామ ఉద్యోగులు మాత్రమే అందుబాటులో ఉండాలని ప్రభుత్వం అందించే నియమనిబంధనలకు లోబడి పాటించాలని సూచించారు.

## అంకాల పరమేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజలు



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటి నగరం మేజర్ పంచాయతీ డైట్ సమీపంలో వెలసిన అంకాల పరమేశ్వరి ఆలయంలో ఉదయం ఆలయంలో అమ్మ వారికి అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయం వద్ద రాహుకాలం పూజలు, కుంకుమార్చన నిర్వహించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు మహిళలు అర్చకులు జగదీష్ పాల్గొన్నారు.



## స్విమ్స్ ఉద్యోగులకు అన్యాయం జరగనివ్వం

**- బిఎంఎస్ రాష్ట్ర కార్యదర్శి శీనప్ప**

**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్:** బిఎంఎస్ రాష్ట్ర కార్యదర్శి శీనప్ప ఆధ్వర్యంలో స్విమ్స్‌లో సుమారు 570 పోస్టులకు రాబోవు నోటిఫికేషన్ ద్వారా గత పాతిక సంవత్సరాలుగా ఇక్కడ పనిచేస్తున్నటు వంటి వారికి అన్యాయం జరుగుతుందని, వారి ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని అలాగే 10 సంవత్సరాల కంటే ఎక్కువ కాలం పని చేస్తున్న ఉద్యోగస్తులకు టైం స్కేల్ అమలు చేయాలని,టీటీడీ ఆసుపత్రుల్లో పనిచేసే ఉద్యోగులకు ఉచిత చికిత్స, ఆరోగ్య సేవలను అందించాలని స్విమ్స్ డైరెక్టర్కు మెమొరాండం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఎంఎస్ స్విమ్స్ ప్రెసిడెంట్ హేమారాణి స్వర్ణలత ఓం నాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాతమ్మ విగ్రహ ప్రతిష్ఠ



**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** మండలంలోని కోగిలేరు గ్రామపంచాయతీ, బసవరాజుకండ్రిగ గ్రామంలో నూతనంగా మాతమ్మ విగ్రహ ప్రతిష్ఠ, కుంభాభిషేకం శుక్రవారం గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. గురువారం సాయంత్రం గోధూళి లగ్నమందు గణపతి పూజ, పుణ్యాహవాచనం, రక్షాబంధనం, బింబశుద్ధి, బింబ అష్ఠ బంధనం, కళశ స్థాపనం, బింబ జలాదివాసం, ధాన్యాధివాసం, పుష్పాధివాసం, శయ్యాధివాసం, మంగళహారతి తీర్థప్రసాద వినియోగం జరిగింది. శుక్రవారము ఉదయం నిత్య కళశారాధనం, ప్రాణ ప్రతిష్ఠ సర్వకళాహెూమం, అమ్మవారి ప్రధానహెూమం, కుంభాభిషేకం, పంచామృతాభిషేకం, అలంకరణం గోపూజ, గోదర్శనం, బళి, మంగళహారతి తీర్థప్రసాద వినియోగం నిర్వహించారు. అనంతరం మాతమ్మ దేవత విగ్రహ ప్రతిష్ఠ, కుంభాభిషేకము చేసి తర్వాత బాట గంగమ్మ ఆలయ ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో బసవరాజు కండ్రిగ గ్రామస్థులు పాల్గొన్నారు.

## తిరుపతి మహానాడులో మాజీ ఎమ్మెల్యే ఎస్సీవీ



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా మినీ మహానాడు కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులతో కలిసి శ్రీకాళహస్తి మాజీ శాసన సభ్యులు ఎస్సి వి నాయుడు పాల్గొన్నారు.

## అర్హులందరికీ పక్కా ఇల్లు మంజూరు చేయాలి



**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** సూళ్లూరుపేట నియోజకవర్గంలో అర్హులైన వారందరికీ పార్టీలకు అతీతంగా పక్కా ఇల్లు మంజూరు చేయాలని నాయుడుపేట బిజెపి నాయకులు అన్నారు. శుక్రవారం పట్టణ సమీపంలోని హౌసింగ్ కార్యాలయానికి చేరుకుని హౌసింగ్ ఏఈఈ శ్రీనివాసులను మర్యాదపూర్వకంగా కలిశారు. నాయుడుపేట పట్టణంతోపాటు రూరల్ మండలం,నియోజకవర్గంలో మంజూరైన ఇళ్ల నిర్మాణాల వివరాలను ఏ ఇ ఇ ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏఈఈ శ్రీనివాసులు మాట్లాడుతూ నాయుడుపేట పట్టణంలో 258, మండలంలో 1319,సూళ్లూరుపేట నియోజకవర్గంలో ఏడు వేల మందికి పైగా ఇళ్ల నిర్మాణాలకు దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు.హౌసింగ్ శాఖ నిబంధనల మేరకు అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఇల్లు మంజూరు చేసేందుకు ప్రపోజల్స్ పంపినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిజెపి ఎస్సీ మోర్చా మాజీ కార్యదర్శి బొల్లకాయల విజయభాస్కర్, జిల్లా మాజీ కార్యదర్శి ఆశా చెంచు కృష్ణయ్య, మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొప్పోలు సుబ్రమణ్యం, బిజెపి నాయకులు సర్వారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి పొట్లపూడి శ్రీనివాసులు, నాయుడుపేట మండలం బిజెపి అధ్యక్షులు పి.రవి,తదితరులు పాల్గొన్నారు.

## తొడగొట్టిన తాతకు మహానాడులో మాట్లాడే అవకాశం దక్కేనా



**పుంగనూరు, మేజర్ న్యూస్ :** మండలంలోని మర్లపల్లి గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు అంజిరెడ్డి(85)గతంలో స్థానిక సంస్థల ఎన్నికల సమయంలో వైసీపీ నాయకులు అతనిపై హత్యాయత్నానికి ప్రయత్నించారు వైసీపీ నాయకుల దౌర్జన్యాలకు రౌడీయిజానికి భయపడకుండా ధైర్యంగా తొడగొట్టి నిలబడి రాష్ట్రంలో టిడిపి నాయకులకు కార్యకర్తలకు ఆదర్శంగా నిలచిన వ్యక్తి అంజిరెడ్డి ఈయనకు చంద్రబాబునాయుడు ప్రమాణ స్వీకారానికి ఆహ్వానం పంపారు అప్పట్లో అంజిరెడ్డి తాత రోడ్డు ప్రమాదంలో గాయపడటంతో సీఎం చంద్రబాబు ప్రమాణ స్వీకారానికి హాజరు కాలేకపోయారు కడపలో ఈ నెలలో జరుగునున్న మహానాడులో మాట్లాడే అవకాశం కల్పించాలని అంజిరెడ్డి మీడియా సమావేశంలో కోరారు.

## మండలంలో పలు పంచాయతీలకు అధ్యక్షుల ఎన్నిక



**పుంగనూరు, మేజర్‌న్యూస్:** నియోజకవర్గ ఇంచార్జ్ చల్లా రామచంద్రారెడ్డిఆదేశాలతో పుంగనూరు మండల పార్టీ ప్రెసిడెంట్ మాధవ రెడ్డి ఆధ్వర్యంలో భీమ గాని పల్లి మోదుగులపల్లి మిట్ట చింతవారి పల్లి నేతిగుట్ల పల్లి చంద్రమకులపల్లి పాలెంపల్లి సుగాలి మిట్ట నల్ల గుట్లపల్లి తండా బోడేవారిపల్లి పంచాయితీ లకుఅధ్యక్షుల్ని ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో గంగాధర రమణ వెంకట్ రెడ్డి మోహన్ రెడ్డి కృష్ణనాయక్ రామకృష్ణ నాయక్ సుబ్రహ్మణ్యం సోము రాంబాబు హరి మంజునాథ్ మధు వెంకటరమణ కోలాట వెంకటరమణ బాబు నాయక్ రూపేంద్ర నాయక్ పెద్ద సంఖ్యలో కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## తెలుగుదేశం నేత వేలుకి శ్రద్ధాంజలి



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం తెలుగుదేశం పార్టీ నాయకులు 9 వవార్డు మాజీ కౌన్సిలర్ సుప్రజ భర్త వేలు అనారోగ్యంతో మృతి చెందారు. వారి భౌతికాయానికి శ్రీకాళహస్తి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రంగినేని చెంచయ్య నాయుడు శ్రద్ధాంజలి ఘటించి. నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు. కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమం



**దొరవారిసత్రం, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశముల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ,జిల్లా ఎయిడ్స్ నివారణ, నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో మన సంస్కృతి కళా సంస్థ బృందం తో వీధి నాటకము ద్వారా హెచ్.ఐ.వి,ఎయిడ్స్‌పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగముగా గురువారం దొరవారిసత్రం మడలం లోని కుప్పారెడ్డిపాళెం నందు వీధి నాటకము ద్వారా హెచ్.ఐ.వి/ఎయిడ్స్ వ్యాధి ఎలా వస్తుంది, ఎలా వ్యాపించదు, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి,హెచ్.ఐ.వి/ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చిన్న చూపు లేకుండాఎలాగా సమాజములో కలసి జీవించాలి,హెచ్.ఐ.వి/ఎయిడ్స్ క్షయ వ్యాధి సంబంధం గూర్చి,సుఖ వ్యాధులు మరియు చికిత్స గూర్చి,కండోమ్ యొక్క ఉపయోగము గూర్చి, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ ఏక్ట్ 2017 గూర్చి ప్రజలలో మన సంస్కృతి కళాసంస్థ -రెడ్డప్ప బృందం వారు చక్కగా అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమములో నవజీవన్-సి.సి-పి.యు ప్రాజెక్టు మేనేజర్, కె. బాలాజీ,ఓ.ఆర్.డబ్ల్యు అయిన వి.ఐశ్వర్య, ఎ.యన్.యమ్ అయిన జి.శ్రీలత,పి.ఇ అయిన డి. నాగార్జునమ్మ, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## గుడిమల్లం పరశురామేశ్వర స్వామి సేవలో మధ్యప్రదేశ్ ఎలక్షన్ కమిషనర్

**ఏర్పేడు, మేజర్‌న్యూస్:** ఏర్పేడు మండలం గుడిమల్ల శ్రీ పరశురామేశ్వర దేవస్థానానికి మధ్యప్రదేశ్ ఎలక్షన్ కమిషనర్ మనోజ్ కుమార్ శ్రీవత్స కుటుంబ సభ్యులతో విచ్చేశారు. వారిని ఆలయ అధికారులు స్వాగతం పలికి శ్రీ పరశురామేశ్వర స్వామి వారి ప్రత్యేక దర్శనం చేయించారు. అనంతరం వేద పండితులు చేత ఆశీర్వచనం చేయించారు.



## హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పసుపులేటి హరిప్రసాద్‌కి సన్మానం



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులైన జనసేన పార్టీ రాష్ట్ర పిఏసి సభ్యులు, ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ ని జనసేన నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా హరిప్రసాద్‌కి జనసేన నాయకులు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి కొట్టే సాయి, ఇతర జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.హరిప్రసాద్ జనసేన పార్టీకి చేసిన నిస్వార్థ సేవలను, పార్టీ అభివృద్ధికి ఆయన కృషిని ఈ సందర్భంగా నాయకులు కొనియాడారు. రాష్ట్ర హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్‌గా ఆయన నియమితులవడం జనసేన పార్టీకి గర్వకారణమని, ఈ బాధ్యతలో ఆయన రాష్ట్ర హస్తకళల అభివృద్ధికి, కళాకారుల సంక్షేమానికి కృషి చేస్తారని నాయకులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కుమార్, ఈర్ల చిరంజీవి, రాఘవ, శ్రీకాళహస్తి మండల అధ్యక్షుడు దండి రాఘవయ్య, ఏర్పేడు మండల అధ్యక్షుడు కిరణ్ రామ్ శెట్టి, శ్రీకాళహస్తి నియోజకవర్గం కాపునాడు అధ్యక్షులు. జనసేన నాయకులు గరికపాటి చంద్ర, పగడాల ప్రతాప్, తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

## నిరుపేద వారికి నిత్యావసరాలు పంపిణీ



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జి కోట వినుత కోట నిస్సహాయ కుటుంబానికి చేయూతనిచ్చారు. 65 సంవత్సరాలు పైబడి భగభగ మండే ఎండలో వీపు మీద సంచి వేసుకుని రోడ్ సైడ్ డబ్బాలు ఏరుకుంటూ ముసలామిడి కనిపించగా వినుత కోట ఆమెను విచారించగా నా జీవనాధారం ఇదేనని, దీనితో వచ్చే డబ్బులతో అనారోగ్యంతో ఇంటి దగ్గర ఉన్న నా కూతురిని, ముగ్గురు చిన్నపిల్లలను, చూసుకోవాలని ఆమె బాధను తెలియజేసింది వెంటనే వినుత కోట ఆ వృద్ధురాలికి నెలకు సరిపడా బియ్యం, సరుకులు, ఇవ్వడం జరిగింది, ముందు ముందు సరైన మార్గం చూపిస్తానని ఆమెకు భరోసా ఇవ్వడం జరిగింది. ఆమె బాధకు వెంటనే స్పందించి సహాయం చేసినందుకు ఆ కుటుంబం సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తొట్టంబేడు మండల ఇంచార్జ్ పేట చంద్రశేఖర్, పట్టణ ఉపాధ్యక్షులు రవికుమార్ రెడ్డి, పేట చిరంజీవి, దినేష్, లక్ష్మణ్, మనీ, ప్రేమ్, కేవిబి పురం మండల అధ్యక్షుడు థామస్, కార్యదర్శి విజయ్, వీర మహిళలు రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్సీని కలిసిన నవీన్, భువన్ కుమార్ రెడ్డి

**తిరుపతి, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ తిరుపతి పార్లమెంటు నియోజకవర్గం పరిశీలకులు మాజీ ఎమ్మెల్సీ దీపక్ రెడ్డి ని శుక్రవారం తిరుపతిలో బిజెపి నేత పి నవీన్ కుమార్ రెడ్డి, టిడిపి నేత, తిరుపతి కోపరేటివ్ టౌన్ బ్యాంకు మాజీ డైరెక్టర్ పి భువన్ కుమార్ రెడ్డిలు మర్యాదపూర్వకంగా కలిశారు. తిరుపతి నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వం చేపడుతున్న పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై దీపక్ రెడ్డితో వారు చర్చించారు. కష్టపడి పనిచేసే వారికి ఆయా పార్టీలలో తగిన గుర్తింపుతో పాటు నామినేటెడ్ పదవులలో ప్రాధాన్యత కల్పిస్తారని దీపక్ రెడ్డి నవీన్ కుమార్ రెడ్డి, భువన్ కుమార్ రెడ్డిలకు సూచించారు.



## శారదమ్మకు నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్సీ దీపక్ రెడ్డి



**తిరుపతి, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ సీడాప్ (నిరుద్యోగ గ్రామీణ యువతకు నైపుణ్య శిక్షణ, ఉద్యోగ అవకాశాల) చైర్మన్, మాజీ ఎమ్మెల్సీ,తెలుగుదేశం పార్టీ తిరుపతి అన్నమయ్య జిల్లాల ఇన్చార్జ్ శ్రీ గునిపాటి దీపక్‌రెడ్డి శుక్రవారం తిరుపతిలోని బిజెపి నేత నవీన్ కుమార్ రెడ్డి స్వగృహానికి విచ్చేసి నవీన్ మాతృమూర్తి శారదమ్మ చిత్రపటానికి పుష్పాంజలి సమర్పించి తన సంతాపాన్ని తెలియజేస్తూ ఘన నివాళులర్పించారు. వ్యక్తిగత కారణాలవల్ల శారదమ్మ శుభ స్వీకరణ కార్యక్రమానికి హాజరు కాలేకపోయానని మాజీ ఎమ్మెల్సీ దీపక్ రెడ్డి నవీన్ కుమార్, కుటుంబ సభ్యులకు తెలిపారు. బిజెపి నేత నవీన్ కుమార్ రెడ్డి, టిడిపి నేత నవీన్ కుమార్ రెడ్డి, కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శాప్ చైర్మన్ రవి నాయుడు,డిప్యూటీ మేయర్ ఆర్సి మునికృష్ణ, టిడిపి నేతలు కోడూరు బాలసుబ్రమణ్యం,మాజీ టౌన్ బ్యాంక్ డైరెక్టర్లు బండారి బాలసుబ్రమణ్యం రెడ్డి, ఆనంద్ బాబుయాదవ్,ఆర్.ముని రామయ్య నాయకులు బుల్లెట్ రమణ,కృష్ణ యాదవ్ మధు ఆనంద్ గౌడ్ ఇతర నాయకులు పాల్గొన్నారు.

## కాణిపాకం వరసిద్ధునికి రూ: 2,50 లక్షల విరాళం

**ఐరాల మేజర్‌న్యూస్:** కాణిపాకం స్వయంభూ శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి నిత్య అన్నదాన ట్రస్ట్‌కి 1,25,000, వేలు రూపాయలు, గోసంరక్షణ ట్రస్టు కి 1,25,000 మొత్తం 2,50,000 చెన్నైకి చెందిన అనిల్ కుమార్, సునీతలు శుక్రవారం ఉదయం ఆలయ ఏఈఓ రవీంద్ర బాబు వహేతులు మీదగా చెక్కు రూపంలో అందజేశారు. ఈ విరాళ ధాత కుఆలయ సంప్రదాయ ప్రకారం.స్వామివారి దర్శన భాగ్యం కల్పించి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈకార్యక్రమంలో ఆలయ సూపర్ డెంట్ వాసు టెంపుల్ ఇన్ స్పెక్టర్ బాలాజీ నాయుడు తదితరులు పాల్గొన్నారు.



## ఇచ్చిన పట్టాలకు ఇంటి స్థలాలు ఎందుకు చూపించరు?



**నగరి, మేజర్‌న్యూస్:** విజయపురం మండలం కె.వి.పురం దళితవాడలో గత ప్రభుత్వం దళితులకు ఇచ్చిన జగనన్న ఇంటి పట్టాలకు స్థలాలు చూపించాలి అని కె.వి.పురం సచివాలయం దగ్గర రిలే నిరాహార దీక్ష రెవెన్యూ అధికారులు ఇచ్చిన పట్టాలకు ఇంటి స్థలాలు చూపించడంలో వచ్చే ఇబ్బంది ఏమి సీపిఐ నియోజకవర్గ కార్యదర్శి కోదండయ్య డిమాండ్ విజయపురం మండలంలోని కె.వి.పురం దళితవాడలో విజయపురం మండల నాయకులు సుబ్రహ్మణ్యం అధ్యక్షతన జరిగిన సచివాలయ దగ్గర నిరసన దీక్ష చేపట్టారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న కోదండయ్య మాట్లా డుతూ గత ప్రభుత్వం సర్వేనెంబర్ 183 నందు సుమారు 78 మందికి ఇంటి పట్టాలు జగనన్న కాలనీ పేరు పైన ఇచారు. కానీ ఇంటి స్థలాలు చూపించడంలో రెవెన్యూ అధికారులు మరిచి పోయారు. దీనిపైన గత 40 రోజులుగా సిపిఐ ఆధ్వర్యంలో రెవెన్యూ అధికారులు ఇచ్చిన ఇంటి పట్టాలను మీరే అన్ని పట్టాలన్న రిజిస్ట్రేషన్ చేసి కూడా ఇవ్వడం జరిగింది. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు స్పందించి వారికి ఇంటి స్థలాలు చూపాలని డిమాండ్ చేశారు. నెల రోజుల్లో సమస్య పరిష్కరించకపోతే సిపిఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ నాయకులు ఏసు పాదం మహేంద్ర విజయపురం గ్రామ కమిటీ నాయకుల సుబ్రహ్మణ్యం రవి శరవణ రాజేష్ గోవిందస్వామి పూర్ణిమ ఆముద మల్లీశ్వరి జయంతి, యువరాణి, రాణెమ్మ, రేఖ, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# మోహిని అవతారంలో మువ్వ గోపాలుడు



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:**

కార్వేటినగరంలో వెలసిన రుక్మిణి సత్యభామ సమేత సంతాన వేణుగోపాలస్వామి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం పల్లకిపై మోహిని అవతారంలో ఊరేగుతూ భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ఉదయం ఆలయంలో సుప్రభాత సేవతో మేల్కొలిపి శుద్ధి తోమాల కొలువు పంచాంగ శ్రవణ అర్చన మొదటి గంట సర్వదర్శనం ఊరేగింపు స్వామివారికి పాలు పెరుగు తేనె హరిద్రవం నారికల జలం సుగంధ ద్రవ్యాలతో స్నాప్న తిరుమంజన నిర్వహించారు. ఉభయ నాంచార్ల సమితుడైన స్వామి ఊంజల సేవలు స్వామి సేవలో సేద తీరారు. అన్నమాచర్ల ప్రాజెక్టు వర్క్ హరికథా కాలక్షేపన్ని నిర్వహించారు. రాత్రి స్వామివారు వైకుంఠనాదిని గరుడవాహనంపై ఊరేగింపు. కార్వేటి నగరం లో వెలసిన రుక్మిణి సత్యభామ సమేత సంతాన వేణుగోపాల్ స్వామి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాల భాగంగా శుక్రవారం రాత్రి స్వామివారు గరుడ వాహన పై విహరిస్తూ దేవదేవుడైన స్వామి వారు శ్రీహరి అవతారంలో సహస్ర శ్రీ లక్ష్మీ హారాన్ని ధరించి తమకు అత్యంత ప్రీతి పాత్రమైన తేయునిపై తిరువీధుల్లో ఊరేగుతూ భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. గరుడ వాహనంపై ఊరేగుతూ తిలకించడానికి గ్రామంలో అధిక సంఖ్యలో పాల్గొన్నారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా బ్రహ్మరాజు చెందిన పట్టు వస్త్రాలు కుటుంబ సమేతంగా సమర్పించారు. గరుడ వాహనంపై అధిరోహించిన స్వామివారు తిరువీధుల వివరించారు. కోలాటాలు చెక్కభజనలు కోలాహలంగా నిర్వహించారు.



భక్తులు కర్పూరలు తెరిచి మొక్కులు తీర్చుకున్నారు. ఊరేగింపు అనంతరం ఏకాంత సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీఓ నాగరత్నం, ఏఈఓ రవి, సూపరిండెంట్ ముని రామయ్య ఆలయ అధికారులు గుణశేఖర్ కిరణ్ సురేష్ కుమార్, ప్రధాన అర్చకులు గోపాలచార్యులు, కంకణ భట్టాచార్యులు తరుణ్ కుమార్, వేద పండితులు నారాయణ దాసరిది రమేష్ శబరి ధ్వనంతరి ప్రశాంత్ సిబ్బంది పాల్గొన్నారు.



# వెతకడం మొదలుపెట్టారు..!

(మొదటిపేజీ తరువాయి)

వసూలు చేస్తున్నారు. తల్లిదండ్రులు ఏ విద్య సంస్థల్లో చేర్పించారు తెలియక ఆందోళన చెందుతున్నారు. డబ్బులు ఇచ్చి విద్యార్థుల డేటా సేకరణ పదో తరగతి, ఇంటర్మీడియట్, రాయబోతున్న విద్యార్థుల డేటాను ఆయా పాఠశాలల సేకరించి కార్పొరేట్ కళాశాల యాజమాన్యం ఇంటర్మీడియట్, బీటెక్, అడ్మిషన్ల కోసం ముందస్తు చర్యలు చేపట్టింది. అడ్మిషన్లు చేయించిన ఏజెంట్ కు కమిషన్లతోపాట వేతనాలు కూడా చెల్లుస్తుండడంతో డబ్బులకు ఆశపడి ఏజెంట్లు విద్యార్థులను కళాశాలలో చేర్పించేందుకు కసరత్తు మొదలుపెట్టారు. ప్రైవేట్ పాఠశాలల ప్రైవేట్ కళాశాలలో చదివే విద్యార్థులు తల్లితండ్రులకు ఏజెంట్లు ఫోన్ చేస్తూ ఇంటర్ మరియు బీటెక్లలో కోరిన బ్రాంచ్లో సీటు ఇప్పిస్తామని విద్యార్థుల తల్లిదండ్రులకు ఆఫర్లు పై ఆపర్లు ఇస్తున్నారు. 10వ తరగతి, ఇంటర్మీడియట్, పరీక్షలు రాయకముందు, అడ్మిషన్ తీసుకుంటే తక్కువగా ఫీజు ఉంటుందని తర్వాత ఫీజులు పెరుగుతాయని ఏజెంట్లు తల్లితండ్రులకు విద్యార్థులకు నమ్మ పలుకుతున్నారు. ఏది ఏమైనా విద్యార్థులు తల్లితండ్రులు ముందు చూపుతో కళాశాల వద్దకు వెళ్లి కళాశాలకు వచ్చింది అన్న డైరెక్టర్లతో లేదా యాజమాన్యంతో మాట్లాడి కళాశాలలో జరిపిస్తే బాగుంటుందని విద్యావంతులు వెచ్చరిస్తున్నారు.

# యువతకు ఉపాధి కల్పించుటకు పరిశ్రమల శాఖ అధికారులు కృషి చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

క్లస్టర్, తిరుపతి, కలంకారీ క్లస్టర్, శ్రీకాళహస్తి, నారాయణవనం పవర్ లూమ్ క్లస్టర్, ఫోటో ఫ్రేమ్స్ క్లస్టర్, తిరుపతి ఏర్పాటుకు చేపట్టిన చర్యల పురోగతిపై సమీక్షించి వేగవంతం చేయాలన్నారు. అధికారులు వివరిస్తూ నారాయణవనం పవర్ లూమ్ క్లస్టర్ మరియు ఫోటో ఫ్రేమ్స్ క్లస్టర్, తిరుపతి రాష్ట్ర స్థాయి ఆమోదం పొంది ప్రతిపాదనలు కేంద్ర ప్రభుత్వానికి ఆమోదం కొరకు పంపారని తెలిపారు. పరిశ్రమలకు సంబందించిన అనుమతులు వివిధ శాఖల అధికారుల వద్ద ఉన్న పెండింగ్ అంశాలు సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. జిల్లాలో ఏపిఐఐసి ద్వారా భూమి కేటాయించబడిన పరిశ్రమలు వివిధ దశలలో వున్నాయని, ఇంకా ప్రారంభించని వాటిని త్వరిత గతిన ప్రారంభించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల శాఖ అధికారి కే పి సుధాకర్, జోనల్ మేనేజర్ ఏపిఐఐసి తిరుపతి విజయ భరత్ రెడ్డి, ఫ్యాక్టరీస్ డిప్యూటీ చీఫ్ రామకృష్ణ రెడ్డి, జిల్లా అగ్నిమాపక అధికారి రమణయ్య తదితర అధికారులు, వివిధ పరిశ్రమల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే మా ధ్యేయం

(మొదటిపేజీ తరువాయి)

అనుభవంతో అన్నింటినీ సరిచేస్తూ గాడిలో పెడుతూ ఇచ్చిన హామీలు నెరవేరుస్తూ అభివృద్ధి సాధిస్తున్నారని, అమరావతి రాజధాని, పోలవరం ప్రాజెక్టు పనులను ప్రారంభించారని, అన్నిప్రాంతాల్లో మౌళిక




వసతులు కల్పిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. పార్టీ పరంగా తిరుపతి పార్లమెంట్ నియోజవర్గంలో గతంలో నాయత్వం సరిగాలేక నాయకులు, కార్యకర్తలు అయోమయం పరిస్థితిలో ఉండగా పార్టీని గతంలో తాను చేసిన అభివృద్ధిని గుర్తించి ప్రజలు తనకు విజయం చేకూర్చా రని, పార్టీపరంగా క్యాడర్లో ఉత్సాహం నెలకొందని, పార్టీసభ్యత్వంలో అందరి సమిష్టికృషితో రాష్ట్రంలో అధిష్టానం ఏ పిలుపునిచ్చినా కమిటీల ఏర్పాటు, తదితర కార్యక్రమాలను త్వరతిగతిన లక్ష్యం అధిగమి స్తున్నామని వెల్లడించారు. నేడు చంద్రబాబు నాయుడు, లోకేష్ సారధ్యంలో భావితరాల ఉజ్వల భవిష్యత్తుకు, అన్ని ప్రాంతాల అబివృద్ధి, అన్నివర్గాల సంక్షేమం కోసం ప్రత్యేకంగా కృషిచేస్తున్నామని ఆయన తెలిపారు. శ్రీకాళహస్తి బొజ్జల సుధీర్ రెడ్డి మాట్లాడుతూ అలిపిరి బాంబ్ బ్లాస్ట్ నుంచి యువగళం వరకు కార్యకర్తలు ఎక్కడ భయపడకుండా ధైర్యంగా పార్టీకి నిలబడ్డారు. మాకు అవకాశం ఇచ్చిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. టీడ్కో హౌసింగ్, రైతులకు కెనాల్ నుంచి నీటి పారుదల చేయాలని కోరుతున్నానన్నారు. అధికారం చేపట్టిన ఈ ఏడాదిలోగానే - ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును అభివృద్ధి పనులకు = శ్రీకారం చుట్టామని, అనేక హామీలు పొందామని, అవన్నీ త్వరలో కార్యరూపం దాల్చనున్నాయని పేర్కొన్నారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధిఅవకాశాలు కల్పించనున్నామని తెలిపారు. మండలాల్లో అగ్నిమాపక కేంద్రాలు మంజూరు చేయించేలా హామీ తీసుకున్నామని, చంద్రబాబు నాయుడు ఆయన ఆశయసాధనకోసం, పాలనాదక్షుడుగా రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం పట్టుదలగా కృషిచేస్తున్నారని బొజ్జల సుదీర్ రెడ్డి పేర్కొన్నారు. ఎమ్మెల్యే రామకృష్ణ మాట్లాడుతూ పార్టీకి కార్యకర్తలే బలం అని ఆయన అన్నారు. ఈనెల 27, 28, 29 తేదీల్లో కడపలో జరిగే మమానాడుకు అందరూ తరలిరావాలని పిలుపునిచ్చారు.తెలుగుజాతి ఆత్మగౌరవాన్ని ఇనుమడించిన ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీ ఏర్పాటు చేసి తెలుగుజాతి ఆత్మగౌరవాన్ని ఇనుమడింపజేయగా చంద్రబాబు ప్రపంచగుర్తింపు తెచ్చారని, అభివృద్ధికి చిహ్నంగా ఉన్నారని ప్రజల అదృష్టమని, టీడీపీకి కార్యకర్తలే కొండంత బలం అని, ఇలాంటి నాయకత్వం ఏపార్టీలో ఉండబోదన్నారు. యువనేత నారా లోకేష్ సమర్థుడైన నాయకుడని, ఎన్ని అవాంతరాలు ఎదురైనా యువగళం పాద యాత్రను దిగ్విజయవంతం గా సాగించారన్నారు. సోమి రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రాన్ని విధ్వంసం చేశారనీ కేసులు పెట్టడం దురదృష్టకరమని ఐటి సెక్టార్ అభివృద్ధిలో చంద్రబాబు ఆదర్శంగా ఉన్నారని మోడీ గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆయన చంద్రబాబునాయుడు వ్యక్తిత్వాన్ని చెప్పడం ఎంతో గొప్పతనం, రాయలసీమ తాగునీరు అందించిన ఘనత ఎన్టీఆర్. సోమశిల, కండలేరు ప్రాజెక్టులు రావడానికి కారణం ఎన్టీఆర్ గ్రోత్ లో ఏపీ 2స్థానంలో ఉంది.



11నెలల్లో 6లక్షల కోట్లతో పెట్టుబడులు తీసుకువచ్చాం. పరిశ్రమలకు రాయితీలు ఇస్తాం. దేశంలో మరెక్కడా తెలుగుదేశం లాగా కార్యకర్తల సైన్యం ఉండబోదన్నారు. కూడూ, గుడ్డ, గూడు నినాదంతో ఎన్టిటి రామారావు తెలుగు దేశం పార్టీని ఏర్పాటు చేయగా పేదరికనిర్మూలనా లక్ష్యంగా చంద్రబాబు పాలనసాగిస్తురన్నారు. వైసీపీ ప్రభుత్వం రాష్ట్రంలో అప్పుల బెడద, ఆర్థిక సంక్షోభం సృష్టించగా - చంద్రబాబు ముఖ్యమంత్రి పదవి చేపట్టిన మరుక్షణం నుండి పరిస్థితిని చక్క దిద్దుతూ అభివృద్ధి, సంక్షే మం కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, మాజీ మంత్రి పనబాక లక్ష్మీ, మాజీ మంత్రి పరసరత్నం, శాప్ చైర్మన్ రవి నాయుడు, మాజీ ఎమ్మెల్యే ఎస్సీవి నాయుడు, మాజీ ఎమ్మెల్యే నెలవల సుబ్రమణ్యం, మాజీ ఎమ్మెల్యే మునిరామయ్య టీడీపీ, ప్రజాప్రతినిధులు, నాయకులు, బూత్, క్లస్టర్, గ్రామకమిటీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

జనం కోసమే
నేటి దినపత్రిక సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం. మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

| కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232 | ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116 |
|---|---|

## ద్రౌపతి సమేత ధర్మరాజుల ఆలయంలో ప్రత్యేక పూజలు



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటి నగరంలో వెలిసిన ద్రౌపతి సమేత ధర్మరాజు ఆలయంలో శుక్రవారం ఉదయం ఆలయంలో అభిషేకం ప్రత్యేక పూజలు, రాహుకాలం పూజలు, కుంకుమార్చనలు నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు రవి యాదవ్, కార్యదర్శి గౌతమ్ రాజు, ఉపాధ్యక్షులు రవి రెడ్డి, కోశాధికారి లక్ష్మీపతి, సహాయ కార్యదర్శి సాయి కమిటీ సభ్యులు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పోలీసులను ఆశ్రయించిన ప్రేమ జంట



**చౌడేపల్లి రూరల్ మేజర్ న్యూస్:** ప్రేమించి పెళ్లి చేసుకున్నాం పెద్దల నుంచి రక్షణ కల్పించండి అంటూ పోలీసులను ఓ ప్రేమజంట ఆశ్రయించింది. వారి కథల మేరకు... చౌడేపల్లి మండలంలోని ఆమినిగుంట గ్రామానికి చెందిన రమేష్ కుమారుడు ప్రేమ్ కుమార్ పెద్దపంజాణి మండలం రాయలపేట తాయిరమ్మ కాలనీ రెడ్డి నాగరాజా కుమార్తె లక్ష్మీ ప్రియ చదువుతూ ఆరు సంవత్సరాల నుంచి ప్రేమించుకుంటున్నారు. కులాంతర వివాహాన్ని పెద్దలు నిరాకరించడంతో వారిరువురు పెళ్లి చేసుకుని స్థానిక పోలీసులను ఆశ్రయించినారు.

## పలమనేరు మున్సిపల్ ప్రజలకు విన్నపం

**పలమనేరు మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన మైనారిటీ కార్పొరేషన్ లోన్ల కొరకు అప్లై చేసుకోదలచిన వారు ఈనెల 25వ తేదీ లోపల చేసుకోవాలి. అదేవిధంగా గతంలో బీసీ కార్పొరేషన్ లోన్లు అప్లై చేసుకుని అర్హత పొందని మైనారిటీలు స్థానిక మెప్మా ఆఫీస్ నందు గతంలో అప్లై చేసుకున్న అప్లికేషన్ డెలిషన్ చేసుకొని తదుపరి కొత్త లోన్ అప్లై చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి కోరారు.




## నడి రోడ్డుపై మద్యం బాబు బాటిల్‌తో వికృత చేష్టలు



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణంలో రద్దీగా ఉండే ఆర్టీసీ బస్టాండ్ సర్కిల్ ఓవైపు దూర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు.. మరోవైపు స్థానికులు మద్యం షాపులు వద్ద మద్యం సేవించి నడిరోడ్డుపై కూర్చుని నిరసన తెలియజేయడంతో స్థానికులు ఔరా.. ఇదేమి కర్మ. అంటూ ఉమ్మడి ప్రభుత్వంపై వ్యతిరేకత వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం మారగాని దుకాణాలు యజమానులందరూ సిండికేట్‌గా మారి దుకాణాలు పక్కనే పర్మనెంట్ రూములు ఏర్పాటు చేయడంతో కూలి పనులు చేసుకునేవారు, విచ్చలవిడిగా తాగి తవ్వుతూ.. రోడ్లమీద ఇలా రావడానికి కారణం ఉమ్మడి ప్రభుత్వం అని ఇలాంటివి కట్టడి చేసి శాశ్వతంగా పర్మనెంట్ రూములు క్లోజ్ చేయాలని శ్రీకాళహస్తి పట్టణం స్థానికులు కోరుతున్నారు. అధికారులు చోద్యం చూస్తూ ఉన్నారే తప్ప ఏ ఒక్కరిపై చర్యలు తీసుకున్న సంఘటనలు ఇంతవరకు జరగలేదు.. విజిలెన్స్ అధికారులు దాడులు చేయడంతో తప్పని పరిస్థితుల్లో పర్మిట్ రూములు మూతపడ్డాయి.. ఇలాగే కొనసాగించాలని స్థానికులు కోరుతున్నారు.

## ఉచిత యోగా తరగతులు

**పాకాల, మేజర్‌న్యూస్ :** పాకాల ఆర్కే స్టేట్ రామకృష్ణ మందిరం వద్ద ఆదివారం ఉదయం ఐదున్నర గంటల నుండి ఏడు గంటల వరకు నిర్మలానంద స్వామి శిష్య బృందం చే ఉచిత యోగ క్లాసులు నిర్వహించబడును. యోగ క్లాసులకు హాజరగు స్త్రీ పురుషులు తమ వెంట యోగామేట్, బెడ్ షీట్ వాటర్ బాటిల్ టవల్ తీసుకు రాగలరు. శారీరక ఆరోగ్యానికి మానసిక ప్రశాంతతకు యోగ ఉన్నత మార్గమని మహర్షులు తెలిపియున్నారు. కావున ఈ చక్కటి అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోగలరని తెలియజేస్తూ వివరాలకు యోగాభ్యాసకులు ఏం ప్రకాష్ 9440511642 బాలాజీ 9440 109161 లను సంప్రదించాలని నిర్వాహకులు తెలిపారు.



## మినీ మహానాడుకు విశేష స్పందన.. భారీగా తరలివచ్చిన టిడిపి శ్రేణులు



**సత్యవేడు, మేజర్ న్యూస్:** తిరుపతి జిల్లా సత్యవేడులో గురువారం నిర్వహించిన టిడిపి మహానాడు స్థానిక విఎంకే కళ్యాణ మండపంలో టిడిపి పరిశీలకులు చంద్రశేఖర్ నాయుడు అధ్యక్షతన,టిడిపి మండల అధ్యక్షులు ప్రవీణ్ కుమార్ రెడ్డి పర్యవేక్షణలో నియోజవర్గ స్థాయి టిడిపి మినీ మహానాడు జరిగింది. ముఖ్య అతిథులుగా రాష్ట్ర యాదవుల కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్,టిడిపి నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ శ్రీపతి బాబు,మాజీ ఎమ్మెల్యే హేమలత తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా రాష్ట్ర యాదవుల కార్పొరేషన్ చైర్మన్ నరసింహయాదవ్ మాట్లాడుతూ గత ఐదేళ్లలో అప్పటి ప్రభుత్వం ఎన్నో ఇబ్బందులకు గురిచేసిన మనో ధైర్యంతో నిలబడి టిడిపి కూటమి ప్రభుత్వాన్ని అధికారం తీసుకురావడానికి కార్యకర్తలే మూల కారణమన్నారు. జండా మోసిన ప్రతి కార్యకర్తను పార్టీ తప్పకుండా గుర్తించి చముచిత స్థానాన్ని కల్పిస్తుంది అన్నారు. కార్యకర్తలకు ఏదైనా సమస్యలు ఉంటే వాటిని పరిష్కరించడానికి తాను ఎల్లవేళలా సిద్ధంగా ఉంటానన్నారు.అయితే ఇందుకు తగ్గట్టు కార్యకర్తలు కూడా వారి సమస్యలను జిల్లా పార్టీకి తెలియజేస్తే ఆన్లైన్లో నమోదు చేయడంతో పాటు వ్యక్తిగతగా దాన్ని పరిష్కరించడానికి కృషి చేస్తానన్నారు.అలాగే ప్రజా అభిప్రాయం మేరకు ప్రభుత్వం పని చేస్తుందన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల విషయంలో ఏకాభిప్రాయం రావాలన్నారు.అలాగే ప్రస్తుతం జరుగుతున్న కమిటీల ఎంపికలోనూ పారదర్శకత ఉండాలన్నారు. టిడిపి నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ శ్రీపతిబాబు కడపలో ఈనెల 27,28,29 తేదీల్లో నిర్వహించే మహానాడు విజయవంతానికి పార్టీ శ్రేణులు అందరూ కృషి చేయాలి అన్నారు.మే 23వ తేదీన తిరుపతిలో నిర్వహించే జిల్లాస్థాయి మహానాడు సభను విజయవంతం చేయాలన్నారు. అంతకుమునుపు దివంగత నందమూరి తారకరామారావు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం టిడిపి కార్యకర్తలకు, వీర జవాన్లకు పలువురికి సంతాపం వ్యక్తం చేసి మౌనం పాటించారు.తదనంతరం వ్యవసాయం, విద్యుత్తు, అభివృద్ధి సంక్షేమం వంటి పలు తీర్మానాలపై పలువురు నేతలు మాట్లాడి బలపరిచారు. అయితే ఈ నేపథ్యంలోనే ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయ రంగానికి అనుసంధానం చేయాలని నాయకులు కోరారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు చందన స్రవంతి,రామాంజనేయులు గిరిబాబు ముదిరాజ్, సుందరరామిరెడ్డి, తిరుమల్ రెడ్డి, యుగంధర్ రెడ్డి, సుధాకర్ నాయుడు, ఎక్స్ ఎమ్మెల్యే హేమలత ,మస్తాన్ యాదవ్ ,శ్రీనివాస్ యాదవ్, గోపిరెడ్డి ,నరేంద్ర ముదిరాజ్ ,అడ్వకేట్ శివా నాయుడు ,మల్లీ నాయుడు ,నందకిషోర్ రెడ్డి, రమేష్ యాదవ్, కార్తీక్ నాయుడు, సతీష్నాయుడు,కన్నయ్య నాయుడు,యాచంద్ర నాయుడు, ఆటో బాలాజీ,ఎండి కుమార్,నెల్సన్ మండేలా, నమశ్శివాయ, పద్మనాభ రాజు, తిరుమలరెడ్డి, మునుస్వామి యాదవ్,గోపిరెడ్డి, లక్ష్మీపతి రాజు, షణ్ముగం, కుమార్, విజయ్, లోకయ్య రెడ్డి, జగన్నాథ్ రెడ్డి, మురళి( చికెన్ చిన్న) గణేష్, సంతోష్ రాయల్, కుమార్, హేమభూషణం, రాధాకృష్ణ, ఏం ఏం రవి, కృష్ణా రాయల్ శోభా రాయల్, పలువురు కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## తల్లి తండ్రులు భయపడవద్దు.. పాఠశాల నడుస్తుంది

**- పాఠశాల కరస్పాండెంట్ హాఫీజ్**

**- స్టేట్ గవర్నమెంట్ కు సంబంధించిన 8,9,10 తరగతులు మాత్రమే రద్దు**



**కుప్పం,మేజర్ న్యూస్:** గత రెండు రోజులుగా హాకింగ్ పాఠశాలను రద్దు చేస్తున్నట్లు వస్తున్న పుకార్లు అవాస్తవమని హాకింగ్ ఇంటర్నేషనల్ స్కూల్ కరస్పాండెంట్ హాఫీస్ పేర్కొన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారులు కేవలం స్టేట్ గవర్నమెంట్ కు సంబంధించి 8,9,10 తరగతులు మాత్రమే రద్దు చేశాయని మిగిలిన సిబిఎస్ఇ పాఠశాల యథావిధిగా జరుగుతుందని తల్లితండ్రులు ఎవరు అధైర్యపడవద్దని చెప్పారు. తమ పాఠశాల 2023 లోనే సిబిఎస్ఇ అనుమతులు పొందిందని అప్పటినుంచి తాము సిబిఎస్ఇ పరిధిలోనే పాఠశాల నడుపుతున్నట్లు వివరించారు. స్టేట్ గవర్నమెంట్ జిల్లా విద్యాశాఖ అధికారులు 8,9,10 తరగతులు రద్దు చేయడం వల్ల ఎలాంటి నష్టం లేదన్నారు. కేవలం రాజకీయ కక్షతోనే పాఠశాల తరగతులు రద్దు అంటు భయాందోళనకు గురిచేస్తున్నారని చెప్పారు. తాను మున్సిపల్ చైర్మన్ ఎన్నికలలో వైఎస్ఆర్సిపి అభ్యర్థిగా పోటీ చేయడంతోనే ఇబ్బందులు మొదలైంది అన్నారు. అధికార పార్టీ తమకు మద్దతు తెలపాలని అనేక రూపాలలో ఒత్తిడి తెచ్చిందని తాను తలగ్గక పోవడం వల్లనే ఇలాంటి పరిస్థితి దాపురించిందని స్పష్టం చేశారు. రాజకీయాలు ఉంటే తనను వ్యక్తిగతంగా ఎదుర్కోవాలని, తమ విద్యాలయాలపై అధికార దాష్టికం చూపడం హేయమైన చర్యగా వర్ణించారు. ఎన్ని ఒత్తిళ్లకు గురిచేసినా భయపడేది లేదని తాము అన్ని నిబంధనలకు లోబడే పాఠశాలను నిర్వహిస్తున్నామని అందుకే తల్లితండ్రులు సైతం తమకు సహకరిస్తున్నారని చెప్పారు. నియోజకవర్గంలో తమ పాఠశాల లాగా వసతులు ఉన్న పాఠశాల లేదని తాము ఒక్కరే ప్రభుత్వ నిబంధనలు తూచా తప్పక పాటిస్తున్నామని అన్నారు.200 మీటర్ల స్పోర్ట్స్ ట్రాక్ ఉన్న ఏకైక పాఠశాల హాకింగ్ అని చెప్పారు.పాఠశాలలో సుమారు 120 మంది సిబ్బంది, 760 మంది విద్యార్థులు చదువుతున్నారు అని తెలిపారు. తరగతుల రద్దు విషయంలో హైకోర్టును ఆశ్రయించనున్నట్లు చెప్పారు.తాము సేవా భవంతో పాఠశాల నడుపుతున్నామని ఎలాంటి లాభాపేక్ష తమకు అవసరం లేదన్నారు. గ్రామీణ ప్రాంత పిల్లలకు నాణ్యమైన విద్యను అందించడమే తమ లక్ష్యం అన్నారు. ఎన్ని ఒడిదుడుకులు వచ్చినా పాఠశాల మూసే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు.

## దళిత విద్యార్థి జేమ్స్‌పై దాడి కేసులో నిందితులను వెంటనే అరెస్ట్ చేయాలి

తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్: ఈరోజు తిరుపతిలోని యూత్ హాస్టల్ నందు రాయలసీమ జిల్లాల డివిఎంసి సభ్యుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో దళిత విద్యార్థి జేమ్స్ పై దాడి చేసిన నిందితులను వెంటనే అరెస్ట్ చేయాలని రాయలసీమ జిల్లాల డివిఎంసి సభ్యులు పాలకుంట శ్రీనివాసులు, వి. రాజ్ కుమార్, మునీంద్ర నాయక్, సరస్వతమ్మ, ఆరుద్ర శ్రీనివాస్ లు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో వీరు మాట్లాడుతూ జేమ్స్ పై దాడి కేసు ఈనెల 16వ తేదీన నమోదు చేసినప్పటికీ ఈ కేసులోనే ముద్దాయిలను ఇంతవరకు అరెస్ట్ చేయకపోవడం చాలా బాధాకర విషయం అని వీరు మండిపడ్డారు. అట్రాసిటీ చట్టం బలంగా ఉన్నప్పటికీ కొంతమంది అధికారులు ఈ చట్టాన్ని నిర్వీర్యం చేస్తున్నారని అని అనడానికి జేమ్స్ కేసు నిదర్శనమని అదేవిధంగా అట్రాసిటీ కేసుల విషయంలో పోలీస్ శాఖ వారు విచారణలో జాప్యం చేస్తుండడం వలన అట్రాసిటీ కేసులో బాధితులకు న్యాయం జరగడంలేదని తెలిపారు. ఎడ్యుకేషన్ హబ్ గా తిరుపతి ఎక్కువ యూనివర్సిటీ లో ఉండడంతో యూనివర్సిటీ గ్రాండ్ కమిషన్ (యు. జి .సి) నియమ నిబంధనలకు ప్రకారం రాయలసీమలో ఉన్న యూనివర్సిటీలను యు.జి.సి కమిషన్ సందర్శించాలని వీరు కోరారు. టీటీడీలో ఎస్సీ ఎస్టీ బ్యాక్లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని అలాగే రూల్ ఆఫ్ రిజర్వేషన్లు ద్వారా ఎస్సీ ఎస్టీ ఉద్యోగాలకు పదోన్నతి కల్పించాలని, దళిత, గిరిజన గోవిందం పేరుతో ఎస్సీ, ఎస్టీ గ్రామాల్లో హిందూ ధర్మ ప్రచార పరిషత్ ద్వారా ఆలయాలు ,వివాహ మండపాలు నిర్మించి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ నివారణ కొరకు అధికారులు పనిచేయాలని వీరు కోరారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ జిల్లాల డివిఎంసి సభ్యులు శేషాద్రి, కృష్ణమూర్తి, రామకృష్ణ, వరలక్ష్మి, బైపల్లి గంగాధర్, చిరంజీవి, నాగలక్ష్మి ,ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



# జిల్లాలో యోగాంధ్ర -2025 కార్యక్రమాల నిర్వహణకు పటిష్ట చర్యలు తీసుకోవాలి : తిరుపతి కలెక్టర్



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్ :** జిల్లాలో యోగాంధ్ర -2025 కార్యక్రమాలు నిర్వహణకు పటిష్ట చర్యలు చేపట్టి అమలు చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ సంబందిత అధికారులకు సూచించారు. శుక్రవారం సాయంత్రం కలెక్టర్ ఛాంబర్ నుండి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న యోగాంధ్ర- 2025 కార్యక్రమం ఒకే భూమి ఒకే ఆరోగ్యం కోసం యోగా.. అనే థీమ్ స్ఫూర్తితో ఈనెల 21 నుండి జూన్ 21 వరకు యోగ మాసంగా ప్రభుత్వం ప్రకటించినందున గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు నిర్వహించాల్సిన అవగాహన కార్యక్రమాల నిర్వహణపై , కార్యాచరణ ప్రణాళిక రూపకల్పన పై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్, జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, మున్సిపల్ కమీషనర్ ఎన్. మౌర్య లతో కలసి జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... యోగాంధ్ర- 2025 కార్యక్రమంలో భాగంగా జిల్లాలో గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు యోగ పై అవగాహన కల్పించేందుకు ప్రజల సహకారంతో ఈ కార్యక్రమం విజయవంతానికి అవసరమైన కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసి అమలు చేయాలనీ, యోగా చేయడం వలన కలిగే ప్రయోజనాలను ప్రజలకు అవగాహన కల్పించి రిజిస్ట్రేషన్ చేయించాలని అన్నారు. ఈ కార్యక్రమాల నిర్వహణకు జిల్లా జాయింట్ కలెక్టర్ పూర్తి సమన్వయ అధికారిగా ఉంటారని , జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి నోడల్ అధికారిగా వ్యవహరిస్తారని తెలిపారు. జిల్లాలో యోగాంధ్ర ప్రచారం-2025 కింద వివిధ కార్యక్రమాలు, పోటీలను సముచిత రీతిలో నిర్వహించడానికి ప్రభుత్వం సూచించిన విధంగా జిల్లా, మండల, గ్రామ స్థాయి కమిటీలను ఏర్పాటు చేయడం జరుగుతుందని, అదేవిధంగా జిల్లాస్థాయి యోగా శిక్షకులు, మండలాల వారీగా మాస్టర్ ట్రైనీలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం నిర్వహణకు సంబంధించి యోగా గురువులు,మాస్టర్ ట్రైనర్ల ను గుర్తించాలన్నారు. యోగ కార్యక్రమం లో పాల్గొనేందుకు సచివాలయాల వారీగా రిజిస్ట్రేషన్ ప్రక్రియను చేయాలన్నారు. మాస్టర్ ట్రైనర్లకు ఈ నెల 24 , 25 తేదీలలో ఐదు సెషన్లలో శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తరువాత వీరు ట్రైనర్ లకు శిక్షణ ఇవ్వాలని తెలిపారు. ప్రతి మండలంలో 4 ట్రైనర్ లు ఉండే విధంగా ప్రతి ఒక్క ట్రైనర్ 50 మందికి శిక్షణ ఇవ్వాలని తెలిపారు. ఈ విధంగా మండలం సుమారు 25 వేల నుండి 30 వేల మంది వరకు యోగా పై శిక్షణ ఇవ్వాలన్నారు. జిల్లాలో సచివాలయ సిబ్బంది ప్రతి ఇంటికి వెళ్లి వారికి యోగా పైన అవగాహన కల్పించి వారిని రిజిస్టర్ అయ్యే విధంగా చూడాలన్నారు. ఇందులో జిల్లా స్థాయిలో, మండల స్థాయిలో , గ్రామ సచివాలయంలో పాల్గొనే వారు, వైజాగ్ లో పాల్గొనే వారు , ఇతర ప్రదేశాల్లో పాల్గొనే వారి పేర్లను రిజిస్టర్ నందు నమోదు చేయాల్సిన బాద్యత సచివాలయ అధికారులదని తెలిపారు. జిల్లాలోని పర్యాటక ప్రదేశాలలో యోగ ఉత్సవాల నిర్వహణకు జిల్లా టూరిజం అధికారి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మే 29 న తిరుపతి నందు, జూన్ 4న చంద్రగిరి ఫోర్ట్ నందు, జూన్ 11 న శ్రీకాళహస్తి/ శ్రీహరికోట , జూన్ 17 న శ్రీహరికోట/ శ్రీకాళహస్తి నందు ఆయా ప్రదేశాలకు సంబంధించిన పర్యాటక ప్రదేశాలలో యోగ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించేందుకు ఆర్డిఓ లు, మునిసిపల్ కమీషనర్ లు , మండల స్థాయి అధికారులతో సమన్వయం చేసుకొని విజయవంతం చేయాలన్నారు. యోగాంధ్ర - 2025 కార్యక్రమాలకు సంబంధించి ఎక్కువ జన సమూహం ఉండే ప్రదేశాలలో ప్రజలకు తెలిసేలా వాల్ పెయింటింగ్ ఏర్పాటు చేయాలని జిల్లాలోని మున్సిపల్ కమీషనర్లను ఆదేశించారు. డి ఆర్ డి ఎ పి.డి., డ్వాక్రా సంఘాల వారికి, డ్వామా, మెప్మా పి.డి.లు జాబ్ కార్డు కలిగిన వారికి, డి.ఈ.ఓ. యునివర్సిటీ/కళాశాలల/ పాఠశాలల విద్యార్థులకు, ఐ.సి.డి.ఎస్, టిటిడి, పోలీస్ వారి సిబ్బంది అందరూ రిజిస్టర్ అయ్యేలా చేయాలని జిల్లా అధికారులు వారి శాఖలలోని ఉద్యోగులందరికి యోగాపై అవగాహన కల్పించి రిజిస్టర్ చేసుకునేలా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమాలను జిల్లా కేంద్రాలలో అనువైన ప్రదేశాలలో , మండల కేంద్రాలలో మేజర్ రోడ్ నందు, గ్రామ స్థాయిలో సచివాలయాల పరిధిలో యోగా కార్యక్రమాలను నిర్వహించాలని తెలిపారు. యోగా చేయడం ద్వారా ఆరోగ్యం బాగుంటుందని, యోగాను జీవితంలో భాగం చేసుకోవాలని, యోగ పై అవగాహన కల్పించడం మన బాధ్యతగా తీసుకొని మంచి కార్యక్రమాన్ని పకడ్బందీగా క్షేత్రస్థాయి వరకు తీసుకెళ్లడంలో ప్రతి ఒక్కరూ వ్యక్తిగతంగా నిమగ్నమై పని చేయాలన్నారు. జిల్లా స్థాయిలో జిల్లా అధికారులు, మండల స్థాయి లో తహసిల్దార్,ఎంపీడీఓలు, గ్రామ స్థాయిలో సచివాలయ సిబ్బంది, వివిధ శాఖల అధికారులందరూ భాగస్వాములై విజయవంతం చేయాలన్నారు. ఈ జూమ్ కాన్ఫరెన్స్ లో గూడూరు సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, తిరుపతి, శ్రీకాళహస్తి, సూళ్ళూరుపేట ఆర్.డి.ఓ. లు రాం మోహన్, భాను ప్రకాష్ రెడ్డి, కిరణ్మయి, సాంఘిక సంక్షేమ అధికారి విక్రం కుమార్ రెడ్డి, పి.డి. డి ఆర్ డి ఎ శోభన్ బాబు, డ్వామా పి.డి. శ్రీనివాస రావు, డి.ఎం.హెచ్.ఓ బాల కృష్ణ నాయక్, ఎ.ఎస్.పి.లు రామ మనోహరాచారి, మున్సిపల్ కమీషనర్ లు, జిల్లా అధికారులు తహశీల్దార్లు , ఎం.పి.డి.ఓ లు తదితరులు పాల్గొన్నారు.



## భారతీయులకు గర్వకారణం ఆపరేషన్ సింధూర్

### కుప్పం పట్టణంలో ఘనంగా తిరంగ యాత్ర

**కుప్పం, మేజర్‌న్యూస్ :** ఆపరేషన్ సింధూర్ భారతీయులకు గర్వకారణమని ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ అన్నారు. ఆపరేషన్ సింధూర్ కు సంఘీభావంగా కుప్పం పట్టణంలో తిరంగ యాత్ర కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ యాత్రలో భాగంగా జాతీయ పతాకాన్ని చేతపట్టి కూటమి నాయకులు పట్టణంలో పెద్ద ఎత్తున ర్యాలీగా బయలుదేరి, ఏపీఎస్ఆర్టీసీ బస్టాండ్ కూడలిలోని భారత రాజ్యాంగ సృష్టికర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, టిడిపి వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పి ఎస్ మునిరత్నం, మాజీ ఎమ్మెల్సీ గౌని వారి శ్రీనివాసులు,టీటిడి బోర్డు మెంబర్ వైద్యం శాంతారాం, డాక్టర్ సురేష్ బాబు, మున్సిపల్ పార్టీ అధ్యక్షుడు రాజ్ కుమార్, మరియు కుప్పం నియోజకవర్గంలోని కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



### రుయా లో నూతనంగా నిర్మించిన

## సిటీ డయాగ్నొస్టిక్ సెంటర్ పై సమీక్షించిన కలెక్టర్



**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** రుయా ఆస్పుపత్రి నందు నూతనంగా నిర్మించిన సిటీ డయాగ్నొస్టిక్ సెంటర్ , ఎక్విప్ మెంట్ పై సంబందిత వైద్య అధికారులతో జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ సమీక్ష సమావేశం నిర్వహించి దిశానిర్దేశం చేసారు. శుక్రవారం ఉదయం స్థానిక కలెక్టరేట్ లోని మిని సమావేశ మందిరం నందు రుయా ఆసుపత్రి నందు నూతనంగా నిర్మించిన సిటీ డయాగ్నొస్టిక్ సెంటర్ , ఎక్విప్ మెంట్ పై సంబందిత వైద్య అధికారులతో సిటీ డయాగ్నస్టిక్ సెంటర్ కు కావాల్సిన ఎక్విప్ మెంట్ ఖర్చులు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇంకా అవసరమైన ఆసుపత్రికి కావాల్సిన మెడికల్ ఎక్విప్ మెంట్ కొనుగోలు చేయుటకు ప్రతిపాదనలను తయారుచేసి సమర్పించాలని , అలాగే సిటీ డయాగ్నొస్టిక్ సెంటర్ నందు ల్యాబ్ టెక్నీషియన్ డిప్యుటేషన్ పై విధులు కేటాయించవలసినదిగా తిరుపతి జిల్లా వైద్య అధికారి డాక్టర్ బాలకృష్ణ నాయక్ ను ఆదేశించారు. రుయా ఆసుపత్రి నందు 134 రక్త, మూత్ర, ఇతర ముఖ్యమైన పరీక్షలుకు గాను 60 టెస్టులు నిర్వహిస్తున్నామని ఇంకా 74 టెస్టులు పరీక్షలు నిర్వహించుటకు కావలసిన ఎక్విప్ మెంట్ ఏర్పాటు చేస్తామని తెలిపారు . అందులో 15 టెస్టులకు సంబంధించి అదనంగా ఎక్విప్ మెంట్ కిట్ అవసరముందని తెలిపారు. తిరుపతి పరిసర ప్రాంతాల్లో వున్న సుమారు 20 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నుంచి వచ్చే రోగులకు సంబంధించిన పరీక్షలు అన్నీ కూడా ఈ సెంటర్ నందు చేసేందుకు అవసరమైన ప్రయత్నాలు చేస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో రుయా గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్ రాధా, తిరుపతి జిల్లా వైద్యాధికారి డా.బాలకృష్ణ నాయక్, ఎస్ వి వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. జి.రవి ప్రభు, వైస్ ప్రిన్సిపల్స్, బయో కెమిస్ట్రీ,పెథాలజీ, మైక్రోబయాలజీ, రేడియాలజీ హెచ్ ఓడిలు మరియు ఆంధ్రప్రదేశ్ మెడికల్ సర్వీస్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఇంజనీరింగ్ విభాగ అధికారులు పాల్గొన్నారు.

## చంద్రబాబును విమర్శించే అర్హత జగన్‌కు లేదు

**- టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్**




**చిత్తూరు ప్రతినిధి మేజర్‌న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి ఉన్నారా చంద్రబాబు నాయుడును విమర్శించే అర్హత వైసిపి వ్యవస్థాపకుడు మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి లేదని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్ అన్నారు. శుక్రవారం స్థానిక టిడిపి జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సప్తగిరి ప్రసాద్ ఇతర టిడిపి జిల్లా నాయకులు మాట్లాడుతూ గురువారం విలేకరుల సమావేశంలో మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడును దొంగల ముఠాకు నాయకుడని ప్రస్తావించడం అవి వేకమని, గతంలో రాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వహించిన వ్యక్తి రాజ్యాంగ బద్ధంగా విధులు నిర్వహిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తిని అవహేళనగా మాట్లాడటం రాష్ట్రంలోని టిడిపి నాయకులు కార్యకర్తలు తీవ్ర స్థాయిలో వ్యతిరేకిస్తున్నారని, మద్యం కేసులో ముద్దాయిలుగా ఉన్న వ్యక్తులను గొప్ప వారిని చెప్పడం, లిక్కర్ కేసులో వచ్చిన సొమ్మంతా 430 కోట్ల రూపాయలు విలువైన బంగారం రైతు బజార్లలో కూరగాయలు కొన్నట్టు కొని ఎక్కడ దాచాడో జగన్మోహన్ రెడ్డి చెప్పాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా టిడిపి కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్ ,జిల్లా క్రిస్టియన్ సెల్ అధ్యక్షుడు మేషాక్, పూతలపట్టు నియోజకవర్గం బిసి సెల్ ప్రెసిడెంట్ ధరణి ప్రకాష్, ఆనగల్లు సర్పంచి కరుణాకరన్, టిడిపి ఎస్సీ సెల్ జనరల్ సెక్రెటరీ గోవిందరాజులు, గ్రామ కమిటీ అధ్యక్షులు సురేష్ పాల్గొన్నారు.

## కార్యకర్తలే జనసేన పార్టీకి కొండంత బలం

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** రేపటి తరాల భవిష్యత్తు కాంక్షించి,సమ సమాజ శ్రేయస్సుకు బాటలు వేస్తూ ఒక నిర్దిష్ట లక్ష్యంతో,ఆశయాల బాటలో సిద్ధాంతాల సాయంతో సామాన్యులు సైతం రాజకీయం చేసేలా యువత కలలు సాకారం అయ్యేలా జన సేనాని పూరించిన శంఖం జనసేన పార్టీ అని సూళ్లూరు పేట నియోజకవర్గ సీనియర్ నాయకులు అట్ల కృష్ణారావు పేర్కొన్నారు. శుక్రవారం నాయుడు పేట మున్సిపాలిటీ పరిధిలోని ఆర్.అండ్.బి గెస్ట్‌హౌస్ నందు నిర్వహించిన జనసేన పార్టీ క్రియా శీలక సభ్యత్వ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ జనం కోసం మేమున్నాం అనే ధైర్యం నింపుతూ ఎన్నో ప్రజా సమస్యలపై గళ మెత్తి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న జనసేనాని



అధినేత పవన్ కళ్యాణ్ అడుగుల్లో నడుస్తూ ఆశయాల ప్రయాణాన్ని సాగిస్తున్న తన సైన్యం ఎలాంటి అపత్కాలంలో ఇబ్బందులు పడకూడదని ఎంతో నిబద్ధతతో పార్టీ భావజాల వ్యాప్తికి, పార్టీ కార్యక్రమాలలో పాల్గొంటూ పార్టీ కొరకు అనుక్షణం శ్రమించే తమ పార్టీ కార్యకర్తలను కుటుంబంగా భావించి వారి యోగ క్షేమాలు కాంక్షించి జనసేనాని చేపట్టిన మహా సంకల్పంమే క్రియా శీలక సభ్యత్వం కార్యక్రమం అన్నారు. ప్రతి కార్యకర్త జనసేన పార్టీలో క్రియాశీలక సభ్యత్వం తీసుకోవాలని కోరారు.

## ఆదివారం జరిగే బడుగుమాకులపల్లి వారపు సంత రద్దు

**శాంతిపురం, మేజర్‌న్యూస్:** కెనమాకులపల్లి గ్రామపంచాయతీ, బడుగుమాకులపల్లె వద్ద కుప్పం-పలమనేరు జాతీయ రహదారిపై నిర్వహించే వారపు సంతను కొన్ని అనివార్య కారణాలవల్ల రద్దు చేస్తున్నట్లు పంచాయతీ కార్యదర్శి జి.అశ్వత్థ నారాయణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.కావున ప్రజలు, వ్యాపారస్తులు మార్పును గమనించి సహకరించాలని కోరారు.అలాగే 25వ తేదీ ఆదివారం జరిగే వారపు సంతను 28వ తేదీ బుధవారం సంత జరుగుతుందని కొనుగోలుదారులకు, ప్రజలకు తెలియజేశారు.

## డీఎస్సీ అభ్యర్థులకు మెటీరియల్ పంపిణీ

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** మైనారిటీ డీఎస్సీ అభ్యర్థులకు చిత్తూరు నియోజకవర్గ




ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ డీఎస్సీ మెటీరియల్‌ను పంపిణీ చేశారు. శుక్రవారం ముస్లిం నాయకులు చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్‌ను అయన నివాసం నందు కలసి మైనారిటీ డిఎస్సి అభ్యర్థులులను గూర్చి చర్చించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అందించే ఉచిత ఉర్దూ మెటీరియల్‌ను పంపిణీ చేసారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి అభ్యర్థి ఈ అవకాశాన్ని సద్వియుగం చేసుకోవాలని సూచించారు. ఇందులో భాగంగా ప్రభుత్వ ఖాజి సయ్యద్ కమాలుల్లా జుహూరి అంజుమన్ తరకీ ఉర్దూ కమిటీ వారు ఎంఎల్ఏకి కృతజ్ఞతలు తెలపారు. ఈ కార్యక్రమంలో అంజుమన్ సభ్యులు అబ్దుల్ ఘని,అబ్దుల్ గఫార్, పీసీఆర్ ప్రిన్సిపాల్, టీడీపీనాయకులు జాఫర్ షరీఫ్, అక్మల్ ఖాన్,కార్పొరేటర్ సయ్యద్, అక్తర్, సుల్తాన్, రసూల్, రూటా మునీర్, షేరు పాల్గొన్నారు.

## ఈతకు వెళ్లి బాలిక మృతి

**ఎస్ఆర్.పురం, మేజర్‌న్యూస్:** ఈతకు వెళ్లి మృతి చెందిన సంఘటన ఎస్ఆర్ పురం మండలంలోని 50 బసివి రెడ్డి పల్లి గ్రామం సమీపంలోని మొక్కల చెరువులో జరిగింది స్థానికుల కథనం మేరకు తమిళనాడు రాష్ట్రం వేలూరు జిల్లా పొన్నై చెందిన లావణ్య(12) తన మేనత్త ఇంటికి వేసవి సెలవుల్లో వెళ్లడం జరిగింది ఈ సందర్భంగా మేనత్త హరి భార్య లత తమ పిల్లలు కార్తీక్ పల్లవి తో పాటు తన అన్న కూతుర్ని గ్రామ సమీపంలోని మొక్కల చెరువులో ఈత చేపల వేట కోసం వెళ్లడం జరిగింది ఆమె చేపలు పడుతుండగా ప్రమాదవశాత్తు పిల్లలు కాలుజారి చెరువులో పడిపోయారు పిల్లల్ని చెరువులో నుంచి కాపాడగా అప్పటికే లావణ్య మృతి చెందడం జరిగింది కార్తీక్ పల్లవి ని ప్రభుత్వాసుపత్రు కి తీసుకెళ్లి మెరుగైన చికిత్స అందిస్తున్నారు పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## యోగ యాత్రను ప్రారంభించిన ఎమ్మెల్సీ

**కుప్పం, మేజర్‌న్యూస్:** పట్టణంలోని టిడిపి కార్యాలయ ఆవరణలో శుక్రవారం నాడు ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ యోగ యాత్రను ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ఆధునిక సమాజంలో ప్రతి ఒక్కరూ ఒత్తిడికి లోనవుతున్నారని, ఇందువల్ల మానవాళి త్వరితగతిన అనారోగ్య పాలవుతున్నట్టు తెలిపారు. ఒత్తిడిని నివారించడం వల్ల అనేక ఆరోగ్య సమస్యల నుండి బయటపడవచ్చని, ఇందుకు ఏకైక మార్గం యోగ మాత్రమే అన్నారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు యోగ ఆంధ్ర - ఆరోగ్య ఆంధ్ర కార్యక్రమాన్ని తీసుకువచ్చినట్టు తెలిపారు. ఆయన ఆదేశాల మేరకు శుక్రవారం పట్టణంలో యోగ యాత్రను ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ యాత్ర జూన్ 21వ తారీకు వరకు కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిటిడి పాలక మండలి సభ్యులు శాంతారామ్, తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చెక్కునత్తం మణి, కౌన్సిలర్ జిమ్ దాము, ప్రభుత్వ ఆయుర్వేద వైద్యులు, యోగ శిక్షకులు గణేష్ పాల్గొన్నారు.



## సీఎం సొంతింటి గృహప్రవేశం పర్యటన ఏర్పాట్లపై కలెక్టర్, ఎస్పీ పరిశీలన

**శాంతిపురం, మేజర్‌న్యూస్:** ఈనెల 24, 25, 26వ తేదీలలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కుప్పం పర్యటన నేపథ్యంలో అందుకు సంబంధించిన ముందస్తు ఏర్పాట్ల పై శుక్రవారం జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, జిల్లా ఎస్పీ మణికంఠ చందోలుతో కలిసి పరిశీలించారు. ఈనెల 25న శాంతిపురం మండలం కడపల్లి పంచాయతీ శివపురం గ్రామం వద్ద ముఖ్యమంత్రి సొంత ఇంటి గృహప్రవేశం కార్యక్రమం ఉన్నందున ఇందుకు సంబంధించిన భద్రతా ఏర్పాట్లు, రూట్ మ్యాప్, సంబంధిత అంశాలపై అడ్వాన్స్ సెక్యూరిటీ లైసెనింగ్ (ఏఎస్-ఎల్)లోభాగంగా వి.కోట నుండి శాంతిపురం మండలం ముఖ్యమంత్రి గారి సొంతింటి వద్ద, గుడిపల్లి మండలం ద్రావిడ యూనివర్సిటీ గ్రౌండ్ నందు హెలిపాడ్,కుప్పం పిఈఎస్ మెడికల్ వరకు భద్రతా ఏర్పాట్లును పరిశీలించి తగు ఆదేశాలు జారీ చేశారు. వి.కోట నుండి కుప్పం వరకు రోడ్డు ప్రక్కన చెట్లు పొదలు తొలగించి, పారిశుధ్యం నిర్వహణ,హెలిపాడ్, మెడికల్ కళాశాల ముఖ్యమంత్రి సొంతింటి వద్ద పరిసర ప్రాంతాల వద్ద శానిటేషన్ నిర్వహణ చేపట్టాలని పక్కాగా చేయాలని డిపిఓను కలెక్టర్ ఆదేశించారు. ముఖ్యమంత్రి సొంతింటి వద్ద వాహనాల పార్కింగ్‌ను ఏర్పాటు చేయాలని,ఆరోగ్య శాఖ వారి బృందం ఉండాలని, టెంపరరీ మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. పటిష్ట బ్యారికేడింగ్‌తో పాటు కట్టు దిట్టమైన భద్రత ఏర్పాటు చేయాలని ఎస్పీ ఆదేశించారు. ఈ ఏఎస్ఎల్ కార్యక్రమంలో ఎఆర్ అడిషనల్ ఎస్పీ నందకిషోర్, పిఆర్ఎస్ఈ చంద్రశేఖర్ రెడ్డి, కుప్పం, పలమనేరు ఆర్డిఓలు శ్రీనివాస రాజు, డిపిఓ సుధాకర్ రావ్, భవానీ, ఏఆర్ డిఎస్ పి.మహబూబ్ బాషా, ఆర్ అండ్ బి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.





## జనసేన సభ్యత్వం తీసుకున్న వారికి రూ.5లక్షల బీమా

### జనసేన పార్టీ ఇంచార్జీ ఉయ్యాల ప్రవీణ్

### నాయుడుపేటలో జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నాయుడుపేట మున్సిపాలిటీ పరిధిలోని ఆర్.అండ్.బి గెస్ట్‌హౌస్‌లో శుక్రవారం సూళ్లూరుపేట నియోజకవర్గ ఇంచార్జీ ఉయ్యాల ప్రవీణ్ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ పార్టీ అధ్యక్షులు,ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు సూళ్లూరుపేట నియోజక వర్గంలో సభ్యత్వ నమోదు చేపట్టినట్లు తెలిపారు. జనసేన పార్టీ మరింత బలోపేతం అయ్యేందుకు పార్టీ క్రియాశీలక సభ్యత్వం నమోదు కార్యక్రమం ఎంతగానో దోహద పడుతుందన్నారు. ఈ అవకాశాన్ని నాయకులు జనసైని కులు,వీర మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పార్టీ సభ్యత్వం తీసుకుంటే సభ్యులకు మేలు జరుగుతుందన్నారు. ఏ పార్టీలో లేని విధంగా రూ.5లక్షల బీమా, 50వేల మెడికల్ ఇన్సూరెన్స్ పార్టీ అధిష్టానం అంది స్తుందన్నారు. కావున జనసైనికులంతా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. అనంతరం పలువురు చేత సభ్యత్వ నమోదును చేయించారు. ఈ కార్యక్రమంలో జన సేన పార్టీ సీనియర్ నాయకులు అట్ల కృష్ణారావు, మండల పార్టీ అధ్యక్షుడు గిండి సతీష్,టౌన్ పట్టణ అధ్యక్షుడు బాలుశెట్టి మండల ఉపాధ్యక్షుడు బోల్ల కాయల కిరణ్,ఓజిలి మండల అధ్యక్షుడు గోపి, నాయకులు శోభన్ బాబు కేశవరెడ్డి, సురేష్, కిరణ్, శీను, సూర్య, చంద్రశేఖర్ శ్రీనివాసులు, వీర మహిళలు, ఆరు మండలాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## యూనియన్ పోరాట ఫలితంగా ఆర్టీసీ ఉద్యగులకు ఉద్యోగ భద్రత

**పుత్తూరు, మేజర్‌న్యూస్:** నేషనల్ మజ్దూర్ యూనియన్ పోరాట ఫలితంగా ఆర్టీసీ ఉద్యగులకు ఉద్యోగ భద్రత కల్పించే 1/ 2019 చట్టాన్ని అమలు చేయాలని డిపో అధికారులకు ఆదేశాలు వచ్చాయని నేషనల్ మజ్దూర్ అసోసియేషన్ యూనియన్ అధ్యక్షులు పీవి రమణా రెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావులు కృషి చేసి సాధించారు. ఆర్టీసీ డిపో అధికారులను నేషనల్ మజ్దూర్ అసోసి యేషన్ యూనిట్ డిపో అధ్యక్షులు సుందరం, కార్యదర్శి శివకుమార్, గ్యారేజి అధ్యక్షులు రమేష్, వైస్ ప్రెసిడెంట్ వాసు, జిల్లా జాయింట్ సెక్రటరి కుమార్, సిసిఎస్ డెలిగేట్ ధన్ రాజ్, ట్రెజరర్ వివన్ కే రెడ్డి, సహాయ కార్యదర్శి బీసీ శేఖర్, అసిస్టెంట్ సెక్రటేరీలు నాగరాజు, వినోద్ కుమార్, కన్నయ్య, సీనియర్ నాయకులు సెల్వం, ఎమ్మెస్ ప్రకాష్, వినాయకం, డిపో లైన్ ప్రెసిడెంట్ మనోహర్‌లు పాల్గొన్నారు. అలాగే రాష్ట్ర అధ్యక్షులు పీవీ రమణారెడ్డి, కార్యదర్శి శ్రీనివాసులు రావులు విజయాన్ని సాధించి నందుకు వారి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. రాష్ట్ర ప్రభుత్వానికి, ఏపీఎస్ ఆర్టీసీ యాజమాన్యానికి, ఎండికి ధన్యవాదాలు తెలిపారు.

